

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 28 జూన్ 2025 | పేజీలు 8


## ఇందిరమ్మ బిల్లులపై అనుమానాలు వద్దు

- బిల్లులు రాకుంటే నాఇల్లు అమ్మైన సహాయం అందిస్తాం
- రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్:** ఇల్లు కట్టుకుంటే ప్రభుత్వం బిల్లులు వస్తాయా రాదా అని అనుమానం వద్దని నా ఇల్లు అమ్మయినా మీకు బిల్లులు చెల్లిస్తానని క్రీడలు యువజన మత్స్య పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ మహిళల లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లు అందించి ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరూ ఇల్లు కట్టుకోవాలని ప్రస్తుతం మక్తల్ కు మొదటి విడత లో 291 ఇండ్లు మంజూరైయ్యని పూర్తిచేసి మళ్లీ ఇంకా ఇండ్లను మంజూరి చేయడానికి కలెక్టర్‌తో సంభాషించానని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెల్లోనే ఇందిరమ్మ ఇళ్ల ప్రెసిడింగులను

మిగతా 2లో

## ఉనికి చాటుకోవడానికి ఊకదంపుడు ఉపన్యాసాలు

- సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక హక్కు బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులకు లేదు
- పాలమూరు రంగారెడ్డిలో నార్లాపూర్ నుంచి ఏదులకు వచ్చే లింకు కెనాల్లే పూర్తికాలేదు నీళ్లు వస్తాయని మాట్లాడడం మీ అవగాహన రాహిత్యానికి నిదర్శనం
- సిఎల్‌పిహాల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి



**మదనాపురం మెజర్‌న్యూస్:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బిఆర్‌ఎస్ నాయకులు సత్యదూరమైన ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యేలు తూడిమేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డి జూరాల ప్రాజెక్టులోని 62 గేట్లల్లో 58 గేట్లు బాగున్నాయని నాలుగు గేట్లకు మరమ్మత్తులు అవసరం ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు చేపట్టిందని త్వరలోనే నాలుగు గేట్లను సైతం పటిష్ఠపరుస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. నాడు టెండర్లు పిలిచి నిధులు మంజూరు చేయని బిఆర్‌ఎస్ నాయకులు నేడు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ అంతా అయిపోయినట్లు తామేదో గతంలో ఉద్ధరించినట్లు మాట్లాడడం వారి ఉనికిని కాపాడుకోవడం కోసమే తప్ప వేరొకటి కాదని ఆయన అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 90శాతం పూర్తయిందని కేవలం 10 శాతం పనులు పూర్తి చేస్తే నీళ్లు ఇవ్వవచ్చునని మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. నార్లాపూర్ నుంచి ఏదులకు వచ్చే లింకు కెనాల్లే నేటికీ పూర్తి కాలేదని నీళ్లు ఎలా వస్తాయని వారు ప్రశ్నించారు. నాడు ఎన్నికల స్టంట్ కోసం ఆన్‌చేసిన మోటర్లు సిఎం హెలికాప్టర్ దిగేలోపే బంద్ అయ్యాయన్నారు. వారు అడిగినట్లు 10% పనులకు కావలసిన 3వేల కోట్ల రూపాయలను ఇప్పి స్తామని చేతనైతే ప్రాజెక్టు పూర్తి చేసి చూపియాలని

మిగతా 2లో

## ఐఏఎస్ ఉదయ్ కుమార్ పై చర్యకు డిమాండ్

- నాగర్‌కర్నూల్‌కలెక్టర్‌గా దళితబంధులో అవినీతి ఆరోపణ
- మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా సీడ్ కార్పొరేషన్ ఎండిగా వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీగా కో-ఆపరేటివ్ అదనపు కమిషనర్‌గా అక్రమాల ఆరోపణలు - ఆకస్మికంగా బాధ్యతలు నుండి తొలగింపు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లాలో గతంలో కలెక్టర్గా పనిచేసిన ఉదయ్ కుమార్ వెంటనే సస్పెండ్ చేసి విచారణ జరిపించాలని జగ్జీవన్ రామ్ స్టేట్ కమిటీ ఉపాధ్యక్షులు కేశ పోగు రాజేష్, అంబేద్కర్ యువసేన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ శ్రీనివాసులు ప్రభుత్వచీఫ్ సెక్రటరీకి శుక్రవారం ఫిర్యాదు చేశారు. గతంలో నాగర్‌కర్నూల్ కలెక్టర్గా ఉదయ్ కుమార్ పనిచేసినప్పుడు దళిత బంధు పథకంలో అవినీతి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొ న్నారు. తాజాగా మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా సీడ్ కార్పొరేషన్ ఎండిగా వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీగా, కో-ఆపరేటివ్ అదనపు కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ పలు అక్రమాలకు

మిగతా 2లో

## ప్రజల మీద ప్రేమ ఉంటే 2 ఎకరాల ప్రభుత్వ భూమిని వెనక్కి ఇప్పించు

- ప్రభుత్వ భూమిని కొనుగోలు చేయడం తప్పని నీ మేనల్లుడితో ఒప్పించు
- మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సవాల్




**జడ్చర్ల, అర్బన్, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి జడ్చర్ల ప్రజలపై ఏమాత్రం ప్రేమ ఉన్నా ప్రభుత్వా సుపత్రి ప్రధాన మార్గానికి అవరోధం కల్పిస్తూ ఆయన మేనల్లుడు కొనుగోలు చేసిన 2 ఎకరాల ప్రభుత్వ భూమిని వెనక్కి ఇప్పించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. శుక్రవారం జడ్చర్ల లయన్స్ క్లబ్ నూతన భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుటుంబీకులు తాము అక్రమంగా కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిని స్వచ్ఛంధంగా వెనక్కి ఇవ్వాలని ఇవ్వకపోయినా కోర్టులో కేసు గెలిచి ఆ భూమిలో నుంచి ఆస్పత్రికి మెయిన్ రోడ్ నిర్మించితీరుతామని ధీమా వ్యక్తం చేసారు. ఆయన మేనల్లుడు అక్రమంగా కొనుగోలు చేసిన 2 ఎకరాల ప్రభుత్వ భూమిని వెనక్కి ఇస్తే మెయిన్‌రోడ్ నుంచి ప్రభుత్వాసుపత్రికి నేరుగా రహదారి సౌకర్యం ఏర్పడుతుందని అభిప్రాయ పడ్డారు. ప్రస్తుతం ఈ 2 ఎకరాల ప్రభుత్వ భూమి వారి చేతిలో ఉన్న కారణంగా ఆస్పత్రికి ఎమర్జెన్సీగా వచ్చే అంబులెన్స్ కూడా చుట్టూ తిరిగి గుంతలు, నాలాల్లోంచి రావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు. ఆయన సొంత అక్క ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసారని దాన్ని వెనక్కి ఇప్పించాలని తాను కోర్టుకు పోతే లక్ష్మారెడ్డి

మిగతా 2లో

## ప్రతి పల్లెకు బీటీ రోడ్లు ఏర్పాటు చేయడమే లక్ష్యం

- ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి పల్లెకు బీటీ రోడ్లు ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లురవి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని జెపి నగర్ నుండి వంగూరు మండలం పోల్కంపల్లి వరకు, అదేవిధంగా జంగారెడ్డి పల్లి నుండి తిమ్మరాశి పల్లి మీదుగా 25 కోట్ల 60 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెల అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు,

మిగతా 2లో

## ఐఏఎస్ ఉదయ్ కుమార్ పై చర్యకు డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడినట్లు విజిలెన్స్ విచారణలో కూడా పలు అవకతవకలు జరిగినట్లు నివేదికలు రావడంతో ఆయనను ఆ బాధ్యతల నుంచి ఆకస్మికంగా తప్పించడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. సీడ్ కార్పొరేషన్ ఎండిగా ఉన్నప్పుడు బోర్డు అనుమతి లేకుండా విత్తనాలు కొనుగోలు చేయడం పలువురు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను నియమించడం బ్రోకర్లను పెట్టుకొని లావాదేవేలు నిర్వహించినట్లు విజిలెన్స్ విచారణలో తేలడం వల్ల ప్రభుత్వం ఇతనికి ఉన్న పలు శాఖలను తొలగించడం జరిగిందని కేవలం బాధ్యతలు నుండి తొలగించడమే కాకుండా వెంటనే ఐఏఎస్ ఉదయ్ కుమారులు సస్పెండ్ చేయాలని ఏసీబీతో విచారణ జరిపించాలని కూడా చీఫ్ సెక్రటరీకి రాసిన లేఖలో కేశపోగు రాజేష్, పెరుమళ్ళ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ కలెక్టర్‌గా ఉన్నప్పుడు దళిత పథకంలో అవినీతి జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని వాటిపై విచారణ జరగకుండానే అప్పటి రాజకీయ నేతల పలుకుబడితో వారితో కుమ్మక్కై బదిలీ కావడం జరిగిందని ప్రస్తుతం వీటన్నిటిపై ఏసీబీతో విచారణ జరిపించి ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయించాలని వీరు డిమాండ్ చేశారు.

## ప్రతి పల్లెకు బీటీ రోడ్లు ఏర్పాటు చేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రవాణా సౌకర్యం మెరుగుపరిచేందుకు ప్రతి పల్లెకు బీటి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి సంక్షేమం, అభివృద్ధి పై దృష్టి సారించిందని వారు పేర్కొన్నారు, రాష్ట్రం ఆర్థిక సంక్షేమంలో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు, కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ యాదవ్, రవీందర్, రాజేష్ రెడ్డి, లింగారెడ్డి, బాలు నాయక్, హనుమ నాయక్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## అనుమానాలు వద్దు

(మొదటి పేజీ తరువాయి)





లబ్ధిదారులకు అంద చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేతల ప్రభుత్వం పేదలకు అండగా ఉండే ప్రభుత్వం అని మాటలు చెప్పేప్రభుత్వం కాదనడానికి లబ్ధిదారులకు ప్రొసిడెంట్లు అందజేయడం నిదర్శనమన్నారు. ఇప్పటివరకు రైతులకు ఉన్న కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని ప్రస్తుతం రైతులు రైతు భరోసా అందించి సాగుకు సాయం అందించిన ఘనత తమదే అని ఆయన అన్నారు, లబ్ధిదారులందరూ ఇల్లు నిర్మించుకుంటే బిల్లులను విడుతల వారీగా లబ్ధిదారుల ఖాతాకు మంజూరు చేస్తుందని అందుకు ప్రతి ఒక్కరూ ఇళ్ళనిర్మాణం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బిల్లుల పై అపోహలు వద్దని విడతల వారిగా బిల్లులు వస్తాయని పేర్కొన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిష్క్యద్య కార్మికులకు సేఫ్టీ కిట్స్ లను అందజేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ శంకర్, స్థానిక ఎంపీడీవో. మున్సిపల్ కమిషనర్. పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఉనికి చాటుకోవడానికి ఊకదంపుడు ఉపన్యాసాలు

(మొదటి పేజీ తరువాయి)

వారు సవాల్ విసిరారు. కుర్చీలు వేసుకుని కూర్చుని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మాట్లాడి అందిన కాడికి దండుకున్న నాటి మాజీ మంత్రులకు ఎమ్మెల్యేలకు ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. డిండి ప్రాజెక్టు విషయంలో ఆరోపణలు చేసే ముందు ఆ పాపం ఎవరిదని ఆలోచించాలన్నారు. 2019 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి అప్పటి నీటిపారుదల శాఖ మంత్రులు నార్లాపూర్, ఏదుల, ఒట్టెం రిజర్వాయర్లకు సంబంధించి సర్వేలు చేసి చెప్పింది మీరే అనేది మరిచిపోయి నేడు నిస్సిగ్గుగా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వనపర్తి జిల్లాలోని ప్రాజెక్టులపైనే సరైన అవగాహన లేని మీరు రాష్ట్ర ప్రాజెక్టుల గురించి, మా ముఖ్యమంత్రి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో ఘోర పరాజయమైన మీరు నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం ఇజ్జత్ అయిన కాపాడుకోవాలని ఇలాంటి నీతిమాలిన నిందారోపణలు వేయకూడదన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో సైతం మీకు గుండు సున్నే మిగులుతుందన్నారు.

# ప్రతి మండలంలో కనీసం 20 అర్హులైన కుటుంబాలను గుర్తించి, వారికి నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించేల చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ఐడీఓసీ సమావేశం హాల్ లో చేయూత పథకంపై నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రత పెన్షన్ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన పెన్షన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు.ప్రజావాణిలో పెన్షన్‌పై ఎక్కువ ఫిర్యాదులు రావడంతో, ఈ అంశంపై పూర్తిగా దృష్టి సారించి అన్ని సమస్యలు త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో కనీసం 20 అర్హులైన కుటుంబాలను గుర్తించి,వారికి నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించేల చర్యలు తీసుకోవాలని అన్నారు. చనిపోయిన పింఛనుదారుల వివరాలు సేకరిస్తే వారి స్థానంలో కుటుంబ సభ్యులలో అర్హులైన వారికి పెన్షన్ మంజూరుపై పరిశీలన జరిపి ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని ఆదేశించారు .గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైనదని, ప్రతి పథకంలో వారి భాగస్వామ్యం చాలా అవసరమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా చేపట్టాలి. ఇందిరమ్మ ఇండ్లు మార్క్అవుట్ నుంచి బేస్‌మెంట్ వరకు ప్రతి దశను వేగవంతంగా,నాణ్యంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, ప్రతి మంగళవారం చీఫ్ సెక్రటరీ ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో గత వారం జిల్లా స్థానం 30వ స్థానంలో ఉండగా, ప్రస్తుతం 15వ స్థానానికి చేరుకోవడం సంతోషకరమని అన్నారు. ఈ దశలో మంచి పురోగతి సాధించిన అధికారులను కలెక్టర్ అభినందించారు. ఇక ముందు కూడా సమన్వయంతో పనిచేస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,రాష్ట్ర సెర్ప్ కార్యాలయ సోషల్ సెక్యూరిటీ పెన్షన్ల పంపిణీ సంచాలకులు గోపాలరావు, డిపిఓ నాగేంద్రం, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని వెనక్కి ఇప్పించు

(మొదటి పేజీ తరువాయి)

మేనల్లుడు కోర్టుకు పోయి దానికి సంబంధించిన డాక్యుమెంట్లను సమర్పిస్తానని చెప్పారని, అయితే ఇది జరిగి ఆరు నెలలు అవుతున్నా ఇప్పటి వరకూ ఆ డాక్యుమెంట్లను కోర్టుకు సమర్పించలేకపోయారని విమర్శించారు. అసైన్ భూమి కొనడం తప్పు అని, దీనిపై తాను నోటీసులు ఇస్తే కోర్టుకు పోయి ఆపడం ఇంకా తప్పు అని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వాసుపత్రిని నాలాలో కట్టించి దానికి రోడ్డు లేకుండా తన మేనల్లుడితో అసైన్డ్ భూమిని కొనుగోలు చేయించారని ఆరోపించారు. నిజంగా జడ్చర్ల ప్రజల మీద ప్రేమ ఉంటే ఆయన పేరు చెప్పి ఆయన మేనల్లుడు అసైన్డ్ భూములను కొనుగోలు చేయడం తప్పు అని చెప్పి ఆ భూములను వెనక్కి ఇప్పించాలని కోరారు. ఇది తాను తన గురించి అడగడం లేదని, కేవలం జడ్చర్ల ప్రజల మేలు గురించి తాను అడుగుతున్నానని స్పష్టం చేసారు. ఒకవేళ ఆ2 ఎకరాలను ఆయన బంధువులు వెనక్కి ఇవ్వనప్పటికీ తాము ఈ విషయంగా కోర్టులో గెలుస్తామని, ఆ 2 ఎకరాలు వెనక్కి తీసుకొచ్చి మెయిన్ రోడ్ నుంచి ఆస్పత్రికి రోడ్ వేయించి తీరుతామని ధీమా వ్యక్తం చేసారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏం చేసారో, తాను ఎమ్మెల్యే అయ్యాక జడ్చర్ల ఏం చేసానో అన్నది ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు ప్రసంశనీయమని, సభ్యులందరికి శు భాకాంక్షలు తెలిపారు.జడ్చర్లను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరినట్లు చెప్పారు.మహబూబ్నగర్ జిల్లాలో విద్యా అభివృద్ధి కోసం ట్రిపుల్ ఐటీ కళాశాల, నవోదయ పాఠశాల శాంక్షన్ లో తన పాత్రను గుర్తు చేశారు.జడ్చర్ల పాత బస్టాండ్ మరమ్మత్తులు చేసి, తిరిగి ప్రారంభించేందుకు ఆర్టీసీ అధికారులతో చర్చించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం తప్పిదం వల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద సర్క్యులర్ సౌకర్యం లేకపోవడం వల్ల బస్సులకు ఇబ్బందులు వస్తున్నాయని, దీనికి శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంలో అక్రమాలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని, అర్హులైన పేదలకే ఇండ్లు అందజేస్తామని స్పష్టం చేశారు.జడ్చర్ల మున్సిపాలిటీకి ఇప్పటికే మంజూరైన నిధులతో పాటు అదనంగా రూపాయలు 15 కోట్లు మంజూరు చేయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు డా.రాంరెడ్డి, లయన్స్ నటరాజ్, కాల్వ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు,చైతన్య చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ వాహనం పై దుండగుల దాడి ని ఖండించిన దయానంద్ ముదిరాజ్



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** శుక్రవారం రోజు వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ నిన్న గురువారం రోజు రాత్రి బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ వాహనం పై దాడి చేసిన వారిని పోలీసులు మీడియా మరియు ప్రజల ముందు ప్రవేశ పెట్టాలి కోరారు ఒక బీసీ నాయకుడిగా గౌడ సామాజికవర్గ ప్రజలను రాజకీయంగా చైతన్య పరుస్తూ ప్రజా సమస్య పై ప్రశ్నిస్తూ మరియు అందరిని కలుపుకునే వ్యక్తి పై దాడి హేయమైన చర్యగా భావిస్తున్నాం తెలగాణ రాష్ట్ర%శీ% ఉద్యమాల గడ్డ అలాంటి గడ్డ పై ప్రజా సమస్యల పై స్పందించే నాయకులపై దాడులు ఈ మధ్యకాలంలో అధికమవుతున్నాయి జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన నాయకులపై దాడులు జరుగుతుంటే సామాన్య ప్రజలకు నాయకులకు స్వేచ్ఛ ఉందా అని ప్రశ్నించారు. ఎలాంటి విష సంస్కృతికి తెలంగాణ రాజకీయలో తావు లేకుండ ఇలాంటి దాడులను ప్రోత్సహించే సహకరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## బాధితుడికి ఎల్ఓసి అందజేత



**నర్వ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా మరికల్ మండలం పరిధిలోని ఏ క్లాస్ పూర్ గ్రామానికి చెందిన సిద్దు కు నాలుగు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన సిద్దుగత కొంతకాలంగాఅనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని, మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి బాధితుడికి 4 లక్షల రూపాయల ను వెంటనే శాంక్షన్ చేయడం జరిగింది అని తెలిపారు. సిద్దు కుటుంబస్తులు సంతోషపడుతూ, ఈ యొక్క సహాయాన్ని మదిలో ఉంచుకొని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి, ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి పేదవాడికి ఉచితంగా ఇళ్లు మంజూరు కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు పూజా కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే బాల్ రెడ్డి మార్చుకో ఆప్షన్ కాజా మియా ,కన్కి రెడ్డి, వెంకట్రామిరెడ్డి, జీకే వెంకటప్ప, ఆనంద్, డి వెంకటప్ప, చౌడప్ప మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పూర్తిగా అమలు కాని ఋణమాఫీ : ధర్నా చేపట్టిన రైతులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల తాసిల్దార్ ఆఫీస్ ముందు క్యాతన్ పల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ కాలేదని ధర్నా చేసి ఆర్ఐ బాలరాజుకు మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు జోషి మాట్లాడుతూ చారిత్రాత్మకమైన రైతు రుణమాఫీ ప్రభుత్వం ఇంకా చాలామందికి రుణమాఫీ చేయలేదని ఆరోపించారు. వెంటనే అందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు రంగమ్మ, రాధాకృష్ణ, మాణిక్యప్ప గౌడ్, వడ్ల పెద్ద నరసింహులు, బోయిని రాములు, వీరన్న, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పీయూస్నాతకోత్సవ వేడుకలో టాపర్స్‌కి బంగారు పథకాలు -పరీక్షల నియంత్రణ అధికారి డా కె ప్రవీణ



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఉన్న పీజీ, డిగ్రీ కోర్స్‌లలో 2022-23, 2023-2024, 2024-2025 విద్యా సంవత్సరాల లో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు త్వరలో పీ యూ లో జరిగే 4 వ స్నాతకోత్సవ కార్యక్రమంలో బంగారు పథకాలు అందజేస్తామని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఫాకల్టీ ఆఫ్ ఆర్ట్స్, సోషల్ సైన్స్, కామర్స్‌లో 21మందికి, ఫాకల్టీ ఆఫ్ సైన్స్ లో 27 మందికి, ప్రొఫెషనల్ ఎంబిఏ, ఎంసీఏ, ఫార్మసీలో 14 మందికి, ఫాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో 9 కి, యూజీ కోర్స్‌లో టాపర్స్ 17 మంది విద్యార్థులకు బంగారు పథకాలు అందజేస్తామని, కాలేజ్ ప్రిన్సిపాల్స్‌కి గోల్డ్ మెయిల్ లిస్టు పంపామని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే నాలుగు రోజుల్లో సమాచారం అందించాలని ప్రిన్సిపాల్స్‌కు సూచించామని పరీక్షల నియంత్రణ అధికారి డా కె ప్రవీణ తెలిపారు.

## బీసీ వసతి గృహంలో ఏసీబీ అధికారులు తనిఖీ



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేటని బిసి బాలుర వసతి గృహంలో శుక్రవారం ఏసీబీ అధికారులు అకస్మికంగా తని ఖీ చేశారు మహబూబ్న గర్ ఏసీబీ డీఎస్పీసిహెచ్ బాల కృష్ణ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు కలిసి తనకి చేపట్టడంతో ఒక్కసారిగా వసతి గృహ వార్డెన్ పట్టణ ంలోని వివిధ శాఖల అధికారులు వసతి గృహాల్లో 18 రకాల రికార్డులను సంబంధిత వార్డెన్ మెయిం టెన్స్ చేయాల్సి ఉంటుందని అందుకు సంబంధించిన ప్రతి రికార్డును పరిశీలిం చారు. 2004 2005 సంవత్సరంలో 2006 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అన్ని విషయాలను అధికారులు పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా, వసతి గృహాల్లో పరిశుభ్రత మరియు విద్యార్థుల సంఖ్య మోనో పాటించి రికార్డుల నమోదు ప్రక్రియ, న్యాయబద్ధంగా ఉందా లేదా అనేక విషయా లను వార్డెన్ అధికారి అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు న్యాయమైనభోజనాన్ని అందించాలని వసతిగృహ అధికారికి సూచించారు.

## బాలికలలో మేధాశక్తిని పెంపొందించడమే లక్ష్యం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** బాలికలలో మేధాశక్తిని పెంపొందించడమే వాయిస్‌ఫోర్ సంస్థ లక్ష్యమని ఫీల్డ్ కోఆర్డినేటర్ శ్రావణి వారణాసి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో వాయిస్ ఫోర్ సంస్థ ఫౌండర్ అనూష భరద్వాజ్ ఆధ్వర్యంలో హర్ వాయిస్ పరిచేయ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఫీలింగ్ సేఫ్ ఫీలింగ్ స్ట్రాంగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈనెల 21 నుండి 30వ తేదీ వరకు 7, 8, 9 తరగతుల 188 మంది బాలికలకు మెలుకువలు, నడవడిక, సమాజంలో ఏ విధంగా ఉండాలి అనే దానిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫీల్డ్ కోఆర్డినేటర్ శ్రావణి వారణాసి తెలిపారు, మనం మనం ఎలా రక్షించుకోవాలని, మేధాశక్తిని ఏ విధంగా మెరుగుపరుచుకోవాలి అనే దానిపై విద్యార్థులకు అవగాహన చేయడం జరిగిందని శ్రావణి వారణాసి పేర్కొన్నారు, అన్ని రంగాల్లో బాలికలు ముందంజలో ఉండాలనే ఉద్దేశంతో ఈ వాయిస్ ఫోర్ సంస్థ అనేక రూపాలలో కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నట్లు ఫీల్డ్ కోఆర్డినేటర్ శ్రావణి వారణాసి తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కౌన్సిల్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని గాలికి వదిలేశారు : గంధం కళ్యాణ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని బాయ్స్ జూనియర్ కళాశాలను సందర్శించిన విద్యార్థి సంఘం నాయకులు ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు గంధం కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ విద్యాసంస్థలలో నిధులు లేక అవస్థలు పడుతున్నారు ప్రభుత్వ పాఠశాలలో కనీస అవసరాలు తీర్చుకునేటువంటి మూత్రశాలలో లేకపోవడం భోజనాశాలలు లేకపోవడం , ఆడుకోవడానికి ఆట స్థలాలు లేకపోవడం, వంట చేయడానికి వంట గదులు నిర్మాణం లేకపోవడం ఒక గదిలో రెండు క్లాసులు బోధించే విధంగా ఇరుకు ఇరుకు గదులలో విద్యాబోధన అందించడం ఇలా చేయడం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతు న్నారు మధ్యాహ్న భోజనం అందించే వారికి అరకొర నిధులు కేటాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారు గురుకులాల్లో చదివే విద్యార్థులకు నీటి వసతులు లేకపోవడం మరుగుదొడ్లు లేకపోవడం ఆడుకోవడానికి ఆట స్థలాలు లేకపోవడం బట్టలు ఆరేసుకోవడానికి ఇబ్బందికరమైనటువంటి పరిస్థితులు ఇలా అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారు ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్స్ లేకపోవడం అరకుర నిధులతో కళాశాల నిర్మాణం చేయడం ల్యాబ్స్‌లలో పరికరాలు లేకపోవడం గత ప్రభుత్వం తీసుకొచ్చిన మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయకపోవడం గ్రామాల నుండి వచ్చేటువంటి విద్యార్థులకు బస్సు సౌకర్యాలు లేకపోవడం ద్వారా విద్యకు దూరమయ్యే పరిస్థితులు వస్తున్నాయి ఇలా రకరకాల సమస్యలు రావడం ద్వారా ప్రభుత్వ విద్య సంస్థలు నీరు కార్చే విధంగా ఉన్నాయి ద్వారా విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు విద్యాసంస్థలలో విద్యార్థుల యొక్క సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఇప్పటివరకు స్కాలర్షిప్స్ ,రియంబర్స్మెంట్స్ బకాయిలు గత మూడు నాలుగు సంవత్సరాల నుండి విడుదల కాలేకపోయాయి విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేయాల్సి వస్తుంది ఈ కార్యక్రమంలో నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

## బీసీల రిజర్వేషన్ల పట్ల-కాంగ్రెస్ ప్రభుత్వం మరో నాటకం

### - కేంద్ర ప్రభుత్వ సహాయా న్యాయవాది రఘువీర్ యాదవ్




**మద్దూర్ మేజర్‌న్యూస్:** బీసీలకు రిజర్వేషన్లు పెంచడం పట్ల కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే ముందు రాష్ట్రంలోని మంత్రి పదవుల్లో, ఎమ్మెల్సీ పదవుల్లో చైర్మన్ పదవుల్లో కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా రాష్ట్రస్థాయి పదవుల్లో బీసీల నాయకులకు తగినంత మేరకు 42 శాతానికి తగ్గకుండా అవకాశాలు కల్పించి తమచిత్తశుద్ధి నిరూపించుకోవాలని, కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లిమ్ మైనార్టీలను మినహాయించి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు వారి జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కల్పించడానికి భారతీయ జనతా పార్టీ నాటికి నేటికి ఏనాటికైనా సిద్ధంగా ఉందని తెలిపారు. ఆమేరకు రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం ప్రకారం చట్టసభలలో గాని, స్థానిక సంస్థల ఎన్నికలలో కానీ మున్సిపాలిటీలలో కానీ రిజర్వేషన్లు కల్పిస్తే నష్టపోయేది బీసీ కులాలు మాత్రమే కానీ ఇతరులు కాదనే సత్యాన్ని రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నీ గ్రహించి, ఆ మేరకు కాంగ్రెస్ పార్టీ పైన,రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని, భారతీయ జనతా పార్టీ బలపరచడం అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. అంతేకానీ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం ప్రకారం బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే “"కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడి పోయింది"” అన్న చందాన బీసీల పరిస్థితి మారుతుందని, అన్నారు. ఆయా ఎన్నికలలో బీసీల స్థానాలలో హిందూవేతరులు రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం మైనారిటీలు రాజ్యాధికారానికి వస్తారని, బీసీల హక్కుల కొరకు రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నీ ఐక్యంగా పోరాడవలసిన అవసరం వచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు వెంకటయ్య యాదవ్, కొడంగల్ తాలూకా అధ్యక్షులు మన్నె బస్వరాజ్‌యాదవ్, జిల్లా యాదవ విద్యావంతుల వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ నాగులు యాదవ్, కార్యవర్గ సభ్యులు లాలప్ప యాదవ్, మండల కార్యదర్శి సాయి కుమార్ యాదవ్, కృష్ణ యాదవ్, నరేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పనితీరు మరింత ప్రభావవంతంగా ఉండాలి

### - నెలవారి సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ. టి. శ్రీనివాసరావు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** పోలీస్ విధులలో పనితీరు ప్రభావవంతంగా ఉండాలని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాసరావు ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరం నందు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్ష లో భాగంగా నేరాల నమోదు, పెండింగ్ కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షలు అమలు, డయల్ 100 కాల్స్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూ ఆర్ కోడ్ పని తీరు, ఫిర్యాదుల పై స్పందన, వాహనాల తనిఖీ, అనుమానిత వ్యక్తుల కదలికలు, రౌడి షిటర్స్ పై నిఘా, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, సైబర్ మోసాల్లో నగదు రిఫండ్, దొంగతనాల కేసుల్లో కేసుల డిటెక్షన్ మొదలగు అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ విధులను విజిబుల్ పోలిసింగ్ తో పాటు ప్రభావవంతంగా ఉండాలని అన్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును గ్రామ పోలీసు అధికారిలు పకడ్బందిగా పని చేయాలని, సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో పోలీస్ అధికారి నెంబర్ తప్పకూడా డిస్ప్లే చెయ్యాలని ఆదేశించారు. పోలీస్ విధులలో ఎస్ఓపి నీ అనుసరించి ముందుకెళ్లాలని, ప్రతిదాన్ని కూడా ప్రొసీజర్ ఫాలో అవుతూ ఉండాలని అన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. కేసులు పెండింగ్ లేకుండా దర్యాప్తు చేయాలి, వేగంగా పోలీసు సేవలు అందించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, అక్రమ రవాణా నివారణకు నిత్యం తనిఖీలు చేయాలని ఆదేశించారు.విధులను బాధ్యతతో నిర్వహించాలని, బాధ్యతారహితంగా ఉండే అధికారులు, సిబ్బంది పై శాఖపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ. మోగిలయ్య.బర్ సెక్యూరిటీ బ్యూరో డి. ఎస్పీ సత్తయ్య, ఎస్బి సిఐ. నాగేశ్వర్ రెడ్డి,గద్వాల్, శాంతి నగర్ సీఐలు శ్రీనివాస్ , టాటా బాబు, సైబర్ సెల్ సి ఐ రాజు, ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ, డీసీఆర్బి విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్ అకాడమీకి ఎంపికైన విద్యార్థులు



**మక్తల్ మేజర్ న్యూస్:** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ శాట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 10, 11న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో గల సైకిలింగ్ అకాడమీ లో ప్రవేశం కొరకు హైదరాబాదులో నిర్వహించిన, 14 నుండి 16 సంవత్సరా లలోపు బాలుర సైకిలింగ్ ఎంపికలో జిల్లా నుండి మండల పరిధిలోని గుర్లపల్లి గ్రామానికి చెందిన ఆర్.మోహన్, మక్తల్‌కు చెందిన బి.వెంకటేష్ పాల్గొని, బ్యాటరీ టెస్టులో, సైకిల్ పోటీలలో అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి, హైదరాబాదులో గల సైక్లింగ్ అకాడమీకి ఎంపికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం సంతోషాన్ని వ్యక్తపరుస్తూ విలేకరుల సమావేశంలో తెలిపారు.ఆర్. మోహన్, బి. వెంకటేష్ ఈ నెల 1న మక్తల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సైకలింగ్ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందారని వీరికి వారం రోజులపాటు సైక్లింగ్ లో మెరుగైన శిక్షణ ఇవ్వడం జరిగిందని బి.గోపాలం తెలిపారు. వీరు ఈ నెల 27న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో గల సైక్లింగ్ అకాడమీలో ప్రవేశం పొందినారని, వీరు అక్కడ గల సైక్లింగ్ కోచుల ద్వారా మెరుగైన శిక్షణ పొంది, జాతీయస్థాయిలో రాణిస్తారని బి.గోపాలం ఆశాభావం వ్యక్తపరిచారు. ఆర్. మోహన్, బి. వెంకటేషులను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, తెలంగాణ సైకిలింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి .మల్లారెడ్డి, బి. విజయ కాంతారావు, దత్తాత్రేయ, వెంకట్ నరసయ్య, నారాయణపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాన్ సింగ్, బి. గోపాలం, కోశాధికారి బి.రూప, క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పి.నరసింహగౌడ్, సత్యాంజనేయులు, బి.దీప, మేస్త్రి ఆంజనేయులు, విష్ణువర్ధన్, అమ్రేష్, రమేష్ అభినందించారు.

## ప్రజాపాలనలో పేదల సొంతింటి కల సహకారం

### - ఇండ్లకు శంకుస్థాపన జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రం లోని స్థానిక వివిధ వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముగ్గు వేసి భూమి పూజ కార్యక్రమలు నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతిటీ కల సహకారం అవుతుందని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూస్తామని పేదోడు సొంటింటిలో ఆత్మ గౌరవంతో బతకాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి.జిల్లా ఓబీసీ అధ్యక్షుడు గొల్ల కృష్ణయ్య.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి వీరన్న. పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్.కె ఆంజనేయులు. పోలేమోని రామకృష్ణ. గోవర్ధన్, జంగిడి శ్రీనివాసులు. రామక్రిష్ణ రెడ్డి. టైసన్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం మండలంలో ఉన్న అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఆదుకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం నుంచి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం శుక్రవారం మండలంలో అంకిళ్ల గ్రామ పంచాయతీలో మండల కాంగ్రెస్ నాయకులు భూమీ పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ గ్రామా గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యాయని ఆయన తెలియజేశారు. అదేవిధంగా నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి కృషి వల్ల గ్రామంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యపాల్ రెడ్డి, రవి నాయక్ , కతల్ ఉసేన్ , కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాపై ఎన్ని దాడులు చేసినా పోరాటాన్ని ఆపేది లేదు

- కారుపై రాళ్లతో దాడి చేయడం హేయమైన చర్య
- తక్షణమే స్పందించిన పోలిస్ శాఖకు నా సలామ్
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** తాను అనేక సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్నానని.. దానిని ప్రోత్సహించేవారు అనేకం ఉన్నా.. నచ్చని వారే దాడులను తెగబడతారని, ఇలాంటి దాడులకు భయపడబోనని... సమస్యలపై పోరాటాన్ని ఆపేది లేదని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ స్పష్టం చేశారు.గురువారం రాత్రి 12 గంటల సమయంలో తన స్వగ్రామమైన వడ్డెవాటకు వెళ్తుండగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తన కారుపై రాళ్లతో దాడి చేశారని, కారు డ్రైవర్ చాకచక్యంతో కారు ముందుకు వేగంగా పోనివ్వడంతో తృటిలో ప్రాణాపాయం తప్పిందన్నారు. ఈ విషయమై శుక్రవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడి జరిగిన విషయాన్ని సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వగానే 10 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకొని తమకు రక్షణ కల్పించి, కంప్లైంట్ ఫైల్ చేయడంతో పాటు ఉదయాన్నే ఘటనా స్థలం వద్ద దర్యాప్తు చేపట్టి, క్లూస్ టీంను పిలిపించి విచారణను వేగవంతం చేశారన్నారు.ఘటన జరిగిందని తెలిసిన కొద్ది నిమిషాల్లోనే పోలీసులు అక్కడికి చేరుకొని తనకు రక్షణగా ఉన్నందున వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా దాడి చేసిన వారు ఎవరైనా సరే వారిని వదిలిపెట్టొద్దని చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరారు. జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రధాన సమస్యలపై 15ఏళ్లగా తాను పోరాటం చేస్తున్నానని చెప్పారు. ఉచిత విద్యా, వైద్యంపై, రైతుల సమస్యలపై, ప్రభుత్వ ఆఫీసుల్లో లంచావతారులపై, పర్యావరణానికి హాని కలిగిస్తున్న స్నేహ చికెన్ పరిశ్రమపై, అక్రమ మైనింగ్ తవ్వకాలపై మరియు జిల్లాలో నెలకొన్న అనేక సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్నానని చెప్పారు. ఈ దాడి జరిగినంత మాత్రన తన పోరాటాన్ని ఆపేస్తానని అనుకుంటే అది వారి అవివేకమని మండిపడ్డారు. ఎన్ని దాడులు చేసినా అదిరేది లేదు, బెదిరేది లేదు.. ప్రజల కోసం ప్రాణ త్యాగానికైనా తాను సిద్ధమని స్పష్టం చేశారు. రాజ్యాంగ బద్ధంగా, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నామని, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని పోరాటం చేస్తలేమని, నిజాయితీగా కొట్లాడుతున్నామన్నారు. ఇకనైనా దాడులు చేసే దుండగులు ఎవరరైతే ఉన్నారో వారు ఇలాంటి పిరికిపంద చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు పాండురంగ యాదవ్, వివి గౌడ్, నరసింహ యాదవ్, స్వప్న, దేవర శివ, అంజన్న యాదవ్, మహేందర్ నాయుడు, అరవింద చారి, బత్తుల జితేందర్, ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్, నాగరాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, బీసీ కుల సంఘాల జెఏసి నాయకులు రాములు యాదవ్, సత్యం యాదవ్, వెంకటన్న గౌడ్, నజీర్, తిరుపతన్న గౌడ్, కొత్త గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫెయిల్ అయిన వాటికి నష్టపరిహారం చెల్లించాల్సిందే

- చట్ట ప్రకారం జీవోటి ఫలితాలలో పూర్తి బాధ్యత కంపెనీలదే
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో సాగు చేస్తున్న సీడ్ పత్తి రైతులకు ఫెయిల్ అయిన వాటికి పూర్తి నష్టపరిహారం చెల్లించాల్సిందేనని అలాగే చట్ట ప్రకారం జీవోటి ఫలితాలలో కంపెనీలే పూర్తి బాధ్యత వహించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులంబ గద్వాల జిల్లాలో సీడ్ పత్తిని సాగు చేస్తున్న రైతులపై అనేక రకాలుగా కంపెనీలు మరియు సీడ్ ఆర్గనైజర్లు పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని, ఫెయిల్ అయిన వాటికి నష్టపరిహారం చెల్లించి, చట్ట ప్రకారం జీవోటి ఫలితాల పూర్తి బాధ్యత కంపెనీలే భరించాలని డిమాండ్ చేశారు. విత్తనపత్తి గత సంవత్సరం పంటకు ఇప్పటిదాకా రైతులకు పేమెంట్ చెల్లించకుండా రైతులను నిండా ముంచుతున్నారని, దశాబ్దాలుగా విత్తనపత్తిని సాగు చేస్తున్న రైతులపై నానాటికీ మధ్య దళారుల దోపిడీ పెరుగుతోందని, ఈ దోపిడీని వలన రైతు అనేక రకాలుగా నష్టానికి గురై మోసపోతున్నారని తెలిపారు. రైతులకు, కూలీలకు ఉపాధికల్పిస్తున్నామని భ్రమలో ఆర్గనైజర్లు అపోహలు సృష్టిస్తున్నారే తప్పా వాస్తవానికి ఆర్గనైజర్లు మాత్రం కోట్లకు పడగలెత్తారని, రైతులకు జీవోటి ఫలితాలలో ఫెయిల్ కాకున్నా అయినట్లు నిర్ధారించి, రైతులకు అప్పులను చూపుతూ దౌర్జన్యంగా వారి భూములను ఆక్రమించుకుంటున్నారని అన్నారు. ఫెయిల్ అయిన జాబితాలో వ్యవసాయ శాఖ కు కేవలం ఒక వారంలోపే కంపెనీలు మరియు ఆర్గనైజర్లు కుమ్మక్కై మరి కొంతమంది రైతుల పేర్లను చేర్చడం ఏమిటని ఆరోపించారు. గత సంవత్సరాల నుండి ఇప్పటివరకు పంట ఇచ్చి ఆరు నెలలు కావస్తున్నా, ఇప్పటిదాకా పేమెంట్ చేయకుండా నీరుగారుస్తున్నారని తెలిపారు. కొత్తవిత్తనచట్టంలో రైతుకు భద్రత కల్పించాలని, పెట్టుబడి సాయంగా లక్ష రూపాయలు వడ్డీ లేని డబ్బులను రైతుకు అందజేయాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా నుండి విత్తనపత్తి కంపెనీలు వేరే ప్రాంతానికి తరలిపోతా యని రైతులకు ఆర్గనైజర్ అపోహాలు సృష్టిస్తూ భయభ్రాం తులకు గురిచేస్తున్నారని, ఈ విషయంపై రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రాంతంలో మాత్రమే విత్తన పత్తి నాణ్యతతో వస్తుందని అన్నారు. విత్తన పత్తి రైతుల జీవితాలతో చెలగా టం ఆడుతున్న ఆయా కంపెనీలు మరియు ఆర్గనైజర్లు రైతులకు న్యాయం చేయకపోతే త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా రైతులందరితో కలిసి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గద్వాల నుండి హైదరాబాద్ కు పాదయాత్ర చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు, జమ్మన్న,గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, గట్టు మల్దకల్ మండల అధ్యక్షులు బలరాం నాయుడు,విష్ణు, నాయకులు మునెప్ప, దయాకర్, గోపాల్, అమరేష్, దొడ్డన్న, సురేష్, గోపాల్, ఆశన్న, భంగి పరుష,కృష్ణ, సామియేల్‌పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నివారణ పోస్టర్ ఆవిష్కరణ - జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



**గద్వాల టౌన్ మేజర్‌న్యూస్:** యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ అవగాహన వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఈ రోజు ఎస్పీ,డిఎస్పీతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే ఆరోగ్య ప్రభావాలు, ఆర్థిక,సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ జిల్లా పోలీసు శాఖ తరపున నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ అమూల్య జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు.విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు. మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు,సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని సూచించారు.ఈ డ్రగ్స్ నిర్మూలన కొరకు జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు. యవత, విద్యార్థులు మత్తు పదార్థాలకు, గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని పిలుపునిచ్చారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ. వై. మోగిలయ్య , ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, గద్వాల, శాంతి నగర్ సిఐలు టంగుటూరు శ్రీను, టాటా బాబు, అర్.ఐ వెంకటేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



**గోపాలపేట మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు గోపాల్పేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఫిజికల్‌టీచర్ సురేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు జూన్ 28 తేదీ నుండి 30వ తేదీ వరకు నిజామాబాదు జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి జూనియర్ అండర్ 15 బాలుర జట్టుకు పాఠశాల నుండి ఎంపికైనట్లు ఆయన తెలిపారు ఈనెల 18వ తేదీన వనపర్తి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ నిర్వహించిన సెలక్షన్లో ప్రశాంత్ బాబు నాయక్ సాయి మణికంఠ మహేష్ చరణ్ ఎంపికైనట్లు తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాం దేవ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు

## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్ డి ఓ సుబ్రహ్మణ్యం



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆర్ డి ఓ సు బ్రహ్మణ్యం సందర్శిం చడం జరిగింది. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ లక్ష్మి దేవి, కార్యాలయ సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి వారికి పలు సలహాలు సూచనలు చేశారు .ఈ సమావేశంలో ఆర్ డి ఓ సుబ్రహ్మణ్యం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవిన్యూ సదస్సు లలో మండల పరిధిలో ని ఆయా గ్రామాలలో ప్రజలు, రైతుల నుండి వచ్చిన దరఖాస్తులను త్వరిత గతిన పరిశీలించి, వాటిని వెంటనే పరిష్కరించాలని చెప్పారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణి చేసిన మల్లేష్ యాదవ్



**పెద్దేముల్ మేజర్ న్యూస్ :** పీఎం ప్రాథమికోన్నత పాఠశాల బునియాదిపూర్ లో గ్రామ నాయకులు వనం మల్లేష్ యాదవ్ శుక్రవారం నాడు విద్యార్థులకు పలుకలు మరియు విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ వితరణ చేశారు. మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన పలకలు నోటి పుస్తకాలు, పెన్నులు పెన్సిళ్లు కుమారుని పుట్టినరోజు సందర్భంగా వితరణ చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలను సంపాదించాలని ఆయన అన్నారు. ఎల్లవేళలా విద్యార్థులకు అండగా ఉంటానని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ శేషు ఉపాధ్యాయులు దయానంద మరియు గ్రామ మాజీ సర్పంచులు నరేందర్, వెంకటేష్ సాగర్ మరియు గ్రామ సీనియర్ నాయకులు వనంతిరుపతయ్య యాదవ్, నాగన్న యాదవ్, యువ నాయకులు మేకల రాములు, గుడిసె మహేష్, శ్యామ్ సుందర్, శ్రీకాంత్, సాయి సాగర్, ఫిరోజ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు. తమ పాఠశాల విద్యార్థులకు వస్తువులు వితరణ చేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగశేషు మల్లేష్ యాదవ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వ్యాపార సంస్థలు జూలై 15లోగా ట్రేడ్ లైసెన్సులు పొందిఉండాలి : మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ పట్టణ పరిధిలో నిర్వహిస్తున్న వ్యాపారస్తులకు వివిధ రకాల వ్యాపార సంస్థలకు తెలియజేయునది 2025-26 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ లు జూలై 15 వతేదిలోగా మున్సిపాలిటీలో తీసుకోవలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ఒక ప్రకటనలో కోరారు జులై 15 వతేదీ తరువాత ఎవరైనా మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం కొనసాగిస్తె వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అదే విధంగా వ్యాపారం సంస్థలు సీజ్ చేయబడతాయి అని తెలిపారు

# పాత్రికేయుల జోలికొస్తే పాలమూరు అగ్నిగుండమే..?

- పాడెనెక్కిన దాసరి నరసింహ దశదినకర్మ దీక్షా శిబిరం వద్దే ..!!
- ఐదో రోజు కొనసాగిన దీక్షలు
- డెస్క్ జర్నలిస్టులు వీడియో జర్నలిస్టుల మద్దతు




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ నిరుపేద జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నాయి. తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహించిన రిలేదీక్షా శిబిరానికి శుక్రవారం డెస్క్ జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు పెద్దసంఖ్యలో వచ్చి సంఘీభావం తెలిపారు. ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇంచార్జ్ తిరుపతయ్య మాట్లాడుతూ మీడియా రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా అనేక సమస్యలు ఉంటాయని తెలిపారు. అయితే ఈ సమస్యల పరిష్కరించే బాధ్యత అధికారులపై ప్రజాప్రతినిధులపై ఆ తర్వాత ప్రభుత్వంపై ఉందన్నారు. గతంలో కూడా 40 రోజుల పాటు టిడబ్ల్యూజేఎఫ్ నిర్వహించిన ఆందోళన కార్యక్రమాల్ని ఆయన గుర్తు చేశారు .ఇప్పుడు కూడా పేద జర్నలిస్టుల కోసం చేపట్టిన రిలే దీక్షలు ప్రతి ఒక్కరు భాగస్వాములై మద్దతు పలకాలని కోరారు. మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు మంత్రినరసింహయ్య మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అర్హులైన పేదజర్నలిస్టులకు ఇండ్లు ఇవ్వకుండా అప్పటి పాలకులు ఇప్పటి పాలకులు సతాయించడం సబబు కాదన్నారు. వీరి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన దీక్షలకు మాల మహానాడు ఆధ్వర్యంలో ఏ కార్యక్రమానికైనా సిద్ధంగా ఉన్నామని వారికి పూర్తిస్థాయిలో మద్దతిస్తున్నట్లు పేర్కొన్నారు. వాకిట అశోక్ కుమార్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలు పరిష్కారం చేయకుంటే పాలమూరులో అగ్నిగుండమే అని ప్రజాప్రతినిధులు అధికారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఇప్పటికే ఐదో రోజు దీక్ష సందర్భంగా జిల్లా కేంద్రంలో అనేకమంది కుల సంఘాలు ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాలు ఇతరత్రా రాజకీయ పార్టీల నేతలు, దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు పలికారని గుర్తు చేశారు.పేద జర్నలిస్టుల కోసం నిర్వహిస్తున్న రిలే దీక్షలు న్యాయపరమైనవని అందుకోసం వివిధ వర్గాలు సంపూర్ణ మద్దతు తెలిపాయని అశోక్ కుమార్ పేర్కొన్నారు. భవిష్యత్తులో జరగబోయే ఆందోళనలకు జర్నలిస్టులు అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు స్థలాల మంజూరు విషయంలో టిడబ్ల్యూజే ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలో భాగంగా త్వరలో మౌలాలి గుట్ట దగ్గర ఇచ్చిన పట్టాలు ప్రదర్శిస్తూ దీక్షా శిబిరం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఇటీవల చనిపోయిన దాసరి నరసింహ దశదినకర్మ దీక్షా శిబిరం ఎదుట నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. పాత్రికేయుల న్యాయపరమైన కోరికలను తీర్చడంతోపాటు వారికి సొంత ఇంటి కల నిజం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఫౌండర్ యాదగిరి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొహమ్మద్ రఫీ, ఉమామహేశ్వర్ రావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు మొయిజు, జిల్లా కార్యదర్శి గోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పసుపుల శ్రీనివాస్, నాయకులు కటిక రవీందర్, కాజా మొయినుద్దీన్, సుకు మార్, ఆరగిద్ద అనిల్ కుమార్, ఆశన్న, రఘు, బాలరాజు, రవి, రవీందర్ గౌడ్, రామకృష్ణ, ఆనంద్, ఎంవి రమణ, ఎం ఏ హాలీం. తదితరులు పాల్గొన్నారు. దీక్షలకు సంఘీభావం :: మహబూబ్ నగర్ లో సమస్యల సాధన కోసం రిలే దీక్షలు చేపట్టిన జర్నలిస్టుల ఆందోళనకు పలువురు మద్దతు తెలిపారు. శుక్రవారం దీక్షా శిబిరాన్ని అనేకమంది సందర్శించి మద్దతు పలికారు. డెస్క్ జర్నలిస్టు తరపున రామస్వామి జయన్న, సాయి, మాణిక్ రావు, చంద్ర కాంత్, నవీన్ కుమార్, ప్రేమ్‌కుమార్, కుమార్, రవికుమార్, విజయకుమార్ కాశీనాథ్, వీడియో సంఘం జర్నలిస్టు ప్రతినిధులు అంజలయ్య, శ్రీనివాస్ ,సంతోష్ కుమార్, రాము, రాజు, నేషనల్ కన్స్యూమర్ ఫోరం నాయకులు కృష్ణయ్య సత్యనారాయణ , యాకత్ అలీ ,చందు ,షేక్ పర్వేజ్ , శివశంకర్ , జర్నలిస్టు సంఘాల నేతల మద్దతు : ఇండ్ల సాధన కోసం జర్నలిస్టులు చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి పలువురు జర్నలిస్టు సంఘాల నేతలు మద్దతు తెలిపారు. వార్త వేదిక ఎడిటర్ చంద్రశేఖర్ గౌడ్, సాక్షి జర్నలిస్టులు మోహన్ దాస్ ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యతో సతమతమవుతున్న జయరాంతాండ



**వంగూరు మేజర్‌న్యూస్:** మండలంలోని సర్వారెడ్డిపల్లి తాండ గ్రామపంచా యతీలోని జయరాం తండాలో త్రాగునీటికై గిరిజన మహిళలు ప్రతినిత్యం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ పైపుల ద్వారా శుద్ధ నీరు సరఫరా అవుతున్న జయరాం తండాలోని వాటర్ ట్యాంకు పురాతనమై శిథిలావస్థకు చేరుకున్నందున నీరు నిల్వ ఉండడం లేనందున ఇంటింటికి త్రాగునీరు సరఫరా కావడం లేదని తాండవాసులు వాపోతున్నారు. త్రాగునీరు ఇళ్లలోకి సరఫరా కాకపోవడంతో ట్యాంకు వద్దే గిరిజన మహిళలు నానా తంటాలు పడుతున్నారు. ట్యాంక్ లో నుండి నీటిని తోడుకోవడానికి వ్యవసాయ డ్రిప్పు పైపులు వేసి తండా మహిళలు నానా ప్లాట్లు పడుతున్నారు. మిషన్ భగీరథ పైపులలో ఉండే చెత్రాలను తీయడం వల్ల ఎత్తులో ఉన్న ఇళ్లకు త్రాగునీరు అసలే రావడంలేదని గగ్గోలు పెడుతున్నారు. చాలారోజుల నుండి త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని తాండవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా వెంటనే తండాలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి మిషన్ భగీరథ పైప్ లైన్ల మరమ్మత్తులు చేపట్టి ప్రతి ఇంటికి మంచినీటిని సరఫరా చేయాలని తాండవాసులు కోరుతున్నారు. ఇట్టి త్రాగునీటి సమస్యపై సంబంధిత గ్రామపం చాయతీ కార్యదర్శి పంచాయతీరాజ్ మిషన్ భగీరథ అధికారులను వివరించగా వాటర్ ట్యాంక్ పురాతనమైనం దున లీకేజ్ కావడంతో పాటు వాటర్ ట్యాంకు ఎత్తు లేనందునఇండ్లలోకి మిషన్ భగీరథ శుద్ధనీరు సరఫరా కావడం లేదన్నారు. దీనికి నూతనంగా పిల్లర్లతో వాటర్ ట్యాంక్ నిర్మాణా నికి ప్రతిపాదనలు పంపనున్నట్లు వారు తెలిపారు. తండాలో గల మిషన్ భగీరథ పైప్ లైన్ల మైనర్ మరమ్మతులను వెంటనే చేపట్టనున్నట్లు తెలిపారు.

## జిల్లాలో మధుమేహం. క్షయ వ్యాధిగ్రస్తుల వైద్య ఆరోగ్య వివరాలను ఆన్ లైన్‌లో నమోదు చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి కలెక్టరేట్ మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లాలోని క్షయ, మధుమేహం వ్యాధిగ్రస్తుల వైద్యం, ఆరోగ్య వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మధుమేహం, క్షయ తదితర వ్యాధిగ్రస్తులు ఎలాంటి వైద్యం పొందుతున్నారు, వారికి ఇస్తున్న మందులు ఏంటి అనే పూర్తి వివరాలు ఒక పోర్టల్ లో నిక్షిప్తం ఉండటం వల్ల భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు వచ్చిన రికార్డు చూసి మెరుగైన వైద్యం అందించేందుకు అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక యాప్ ను తయారు చేయించారు. వనపర్తి మెడికల్ హెల్త్ రికార్డు అనే యాప్ లో వివరాలు ఏ విధంగా నమోదు చేయాలి, దీనిని ఏ విధంగా నియంత్రించాలి అనే విషయాల పై శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. యాప్ పై అవగాహన కల్పించుకొని జిల్లాలోని వ్యాధి గ్రస్తుల వివరాలు నమోదు. చేసేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను.సూచించారు. జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి డాక్టర్ పరిమళ, ఈ డి.యం విజయ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడపిల్లలు వేధింపులకు గురైతే ధైర్యంగా షీ టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వండి - షిటీం పోలీసులు




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆడపిల్లలు వేదింపులకు గురి అయితే దైర్యంగా షీటీం పోలీసులకు సమాచారం ఇవ్వాలని చర్యలు తీసుకుంటామని పోలీసులుచెన్నయ్య,బాలరాజు అన్నారు.జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శుక్రవారం నారాయణపేట మండలం బైరంకొండ గ్రామం, ప్రభుత్వ పాఠశాలలో షీ టీం పోలీసులు అమ్మాయిలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ కామెంట్లు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటి మొదలగు విషయాల పై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు చెన్నయ్య, బాలరాజు లు మాట్లాడు తూమహిళలకు విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బం దులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చునని లేదంటే షీ టీం 8712670398 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని తెలిపారు.ఫిర్యాదు ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై దృష్టి సారించి బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించా లని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో భరోసా సెంటర్ ఏర్పా టు చేయడం జరిగిందని ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించి న మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగు తుందనీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ పై దాడి చేసిన వ్యక్తులపై వెంటనే అరెస్టు చేయాలి



**మదనాపురం మేజర్ న్యూస్ :** గురువారం రాత్రి బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పై దాడి ఖండిస్తూ దుండగులు ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదుబీసీల కోసం దశాబ్దాలుగాఉద్యమాలు చేస్తూ ప్రజా సమస్యల తన సమస్యలుగా భావిస్తూ జిల్లాలనే కాకుండా రాష్ట్రస్థాయిలో కూడా అన్ని సమస్యలు పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నటువంటి బీసీల ముద్దుబిడ్డ యుగంధర్ గౌడ్ దుండగులను 24 గంటల్లో అరెస్టు లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో అన్ని బీసీ సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం దమ్ము ధైర్యం ఉంటే ముందుకు వచ్చి ఎదుర్కోవాలి అంతేగాని పిరికిపందల వచ్చి దాడి చేస్తే భయపెడితే భయపడే వ్యక్తి కాదు మా రాచాలా యుగంధర్ గౌడ్ ఎన్ని సమస్యలు ఎదురైన ప్రజల కోసం ప్రశ్నిస్తూనే వారికి న్యాయం చేసే వరకు పోరాడుతాడు అని అన్నారు.

## బాధితుడికి ఎల్ఓసి అందజేత



**నర్వ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా మరికల్ మండలం పరిధిలోని ఏ క్లాస్ పూర్ గ్రామానికి చెందిన సిద్దు కు నాలుగు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన సిద్దు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని, మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి బాధితుడికి 4 లక్షల రూపాయల ను వెంటనే శాంక్షన్ చేయడం జరిగింది అని తెలిపారు. సిద్దు కుటుంబస్తులు సంతోషపడుతూ, ఈ యొక్క సహాయాన్ని మదిలో ఉంచుకొని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కి మరియు ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలియజేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటి పరిధిలోని హనుమాన్ నగర్ 16వ వార్డు కు చెందిన కమలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణ ఆర్థిక సాయంగా 5వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భగత్ సింగ్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కనుక సత్యనారాయణ, భీమయ్య, బిఆర్ఎస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, తర్నికల్ రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తాళ్ల సురేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## నూతన కమిటీ బిజెపిని పటిష్టం చేయాలి - బిజెపి మండల అధ్యక్షులు జ్యోతి సాయిబన్న




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం బిజెపి నూతన కమిటీ కలిసికట్టుగా పని చేసి పార్టీని పటిష్టం చేయాలని మండల బిజెపి అధ్యక్షులు జ్యోతి సాయిబన్న కోరారు.మండల బిజెపి పూర్తి కార్యవర్గాన్ని ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ మండలంలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలని అన్నారు.మండల కమిటీని 11మంది పదధికారులు మిగితా కార్యవర్గ సభ్యులని ప్రకటించారు. మండలం ఉపాధ్యక్షులు గా జిల్లాలపూర్ శివప్ప,ఆర్. ప్రభాకర్, భీంసేన్ జోషి, కె చెన్నమ్మ ,, ప్రధాన కార్యదర్శులు గా శ్రీనివాస్ గణప, సాక ప్రవీణ్ కుమార్, కార్యదర్శులుగా మంగలి రవికుమార్, హన్మమ్మ, శ్రీనివాస్, పిల్లి ఉషారాణి ,కోశాధికారి గా జి. ప్రభాకర్ రెడ్డి తో పాటు మిగితా మండల కార్యవర్గ సభ్యులను ప్రకటించారు. ఇట్టి బాధ్యత లు తక్షణమే అమలులో కి వస్తాయని తెలిపారు.

## గొర్ల మేకల పెంపకం దారుల సమస్యలను పరిష్కరించాలి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్.న్యూస్ :** గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యలను వెంటనే హామీలను అమలు చేయాలని గొర్ల మేకులు పెంపు అందాల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కిల్లే గోపాల్ ఉడత రవీందర్ డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జి మహేష్ అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూగత ప్రభుత్వం రెండవ విడత డి డి లు కట్టించుకుని గొర్రెలు పంపిణి చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాకముందు వారి మేనిఫెస్టోలోనే గొర్రెలకు బదులు అరులైనటువంటి కాపర్లకు అందరికీ ఇస్తామని హామీ ఇచ్చి నేటికి నెరవేర్చులేదన్నారు. వర్షాకాలం ప్రారంభమై సీజనల్ వ్యాధులు జీవాలకు వచ్చే అవకాశం ఉంది కాబట్టి సరిపడ అటువంటి మందులు టీకాలు సంచారహానాన్ని అందుబాటులో ఉంచాలని అన్నారు వలస వెళుతున్నటువంటి గొర్రె కాపర్లకు రక్షణ కల్పించాలని గొర్ల కాపర్లకు కనీసం 10 లక్షలు భీమా సౌకర్యం కల్పించలని అన్నారు.

## నూతన ఎస్సై జగదీశ్వర్ ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**కోడేరు, మేజర్ న్యూస్ :** కోడేరు మండల కేంద్రంలో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జగదీశ్వర్ ను బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం ఆధ్వర్యంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై జగదీశ్వర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో శాంతిభద్రతలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచితంగా కంది విత్తనాల పంపిణీ



**నర్వ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్నటువంటి ఉచితంగా విత్తనాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, నర్వ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రోజు మండల వ్యవసాయ అధికారి అఖిల రెడ్డి ఆధ్వర్యంలో, మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ మాట్లాడుతూ రైతులు ప్రైవేట్ దళారుల చేతిలో మోసపోకుండా, కల్తీ విత్తనాలకు కకృతి పడకుండా, ప్రభుత్వ మందిస్తున్నటువంటి %వా=+ -52, వా=+ -105,ర్రా=+ -176, ఔ=+జు% -97 రకము కంది విత్తనాలు నర్వ మండల రైతు వేదికలో అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రైవేటు దళారులకు వేలకు వేలు పెట్టి విత్తనాలు కొనుగోలు చేస్తే దిగుబడి రాక రైతులు అప్పుల బారిణ పడ్డి నష్టపోతున్నారని అన్నారు. రైతులు నష్టపోవద్దని మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. నర్వ మండల కేంద్రంలో మొత్తం 98 క్వింటల కంది విత్తనాలు రావడం జరిగిందని, కావలసిన రైతులు కంది విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఏవో అఖిల రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శరణప్ప, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, అయ్యన్న, అజయ్ కుమార్, అధికారులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు పడక రైతుల విలవిల

### జూన్ ప్రారంభంలో వర్షాలు తర్వాత చినుకు కూడా పడలే రైతుల ఆవేదన - రైతు కావాలి నరసింహులు



**మరికల్ మేజర్ న్యూస్:** వానకాలం ప్రారంభంలో జోరుగా కురిసిన వర్షాలు ఇప్పుడు చూద్దామన్న చినుకు కనిపించడం లేదు. కొన్ని రోజులుగా వర్షాలు కురవక పోవడంతో విత్తనాలు సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. వానలు లేక విత్తుకున్న విత్తనాలు మొలవక అలాగే మొలిచిన విత్తనాలు వాడిపోవడంతో వరుణుడి రాక కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. జూన్ ప్రారంభంలో పడిన తొలకరి చినుకులతో రైతులు ఏరువాక సాగారు. పొలాలను దున్ని వాన చినుకు కోసం ఎదురుచూస్తున్నారు. వర్షాధారిత పంటలైన పత్తి మొక్కజొన్న. కంది వంటి మెట్ట పంటలు వేసుకున్నారు. వర్షాలు కురుస్తాయన్నా ఆశతో ఇప్పటివరకు ఆయా పంటలపై అప్పుచేసి పెట్టుబడులు పెట్టారు. జూన్ మూడట్లో పడిన వర్షాలే తప్ప ఇప్పటివరకు చినుకు జాడలేదు నాటి నుంచి నేటి వరకు మేఘాలు ఊరిస్తున్నావే తప్ప వర్షం కురవడం లేదు. దీంతో వర్షాలు లేక పొలాల్లో పంటలో వాడిపోతున్నాయి. అంతేకాకుండా దుక్కులు దున్ని రెడీగా పెట్టుకున్న రైతులు వర్షం కురిసే విత్తనాలు పెట్టుకునేందుకు ఎదురుచూస్తున్నారు.

## జులై 9 దేశవ్యాప్త సమ్మె సిఐటియు టౌన్ కన్వీనర్ రాజ్ కుమార్

**పాలమూరు మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నాలుగు లేబర్ కొడుల రద్దు,కనీస వేతనాల అమలు,తదితర సమస్యల పరిష్కారం కోసం జులై 9 దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు టౌన్ కన్వీనర్ జి.రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పి హెచ్ సి సుప్రవైజర్ ఢిల్లీ రోజా షాపింగ్ రిలయన్స్, విశాల్, మాటు, నేషనల్ , తదితర మాల్స్ మేనేజర్లకు , అశ్విని, ఎలెనోండా, శ్రీరామ,బజాజ్ షోరూమ్స్, మేనేజర్లకు సమ్మె నోటీస్ అందజేశారు. జులై 9న జరిగే సమ్మె కార్యక్రమానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు యాదమ్మ,పద్మ, యశోద, పద్మావతి పాల్గొన్నారు.

## కాలని అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరు చేయడం సంతోషం
### - ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి కృతజ్ఞతలు
### - కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు మల్లికార్జున్



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 14వ వార్డు అభివృద్ధికి అడిగిన వెంటనే కోటి రూపాయలు మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు ఎర్ర మల్లికార్జున్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం పట్టణంలోని లైన్స్ క్లబ్ వారి నూతన భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే తో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత తమ కాలని సమస్యల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో పాటు నల్లకుంట, త్రిశూల్ నగర్ కాలనీలలో ఎస్సీలు, బీసీలు, ఆర్థికంగా వెనకబడ్డ వారు అధికంగా ఉన్నారనీ అన్నారు. తమ వార్డులో అనేక సమస్యలు ఉన్నాయి వార్డు అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ని కోరగా స్పందించిన ఆయన వెంటనే వివిధ పనుల కోసం కోటి రూపాయలు మంజూరు చేశారనీ అన్నారు. తమ కాలని ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని కాలని అభివృద్ధి కోసం కోటి రూపాయల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మృతి చెందిన రేషన్ డీలర్ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేత



**వెల్దండ. మేజర్ న్యూస్ :** ప్రతి నెల రేషన్ బియ్యం ఇచ్చే క్రమంలో దుమ్ము. ధూళితో డీలర్లు. వారి కుటుంబ సభ్యులు అనారోగ్యం బారిన పడుతున్నారని. అనారోగ్యం కారణాలతో మృతి చెందిన రేషన్ డీలర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి మండల అధ్యక్షుడు జంగయ్య అన్నారు . ఇటీవల మండల పరిధిలోని. పోచమ్మ గడ్డ తాండ రేషన్ డీలర్ గమ్లి భర్త తావుర్యా నాయక్ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో శుక్రవారం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి. రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని రేషన్ డీలర్ గమ్లికి. అందజేశారు కుటుంబ సభ్యులను ఓదార్చారు. రేషన్ డీలర్ గమ్లి భర్త తావుర్యా నాయక్ మృతి చెందడం ఎంతో బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు నరసింహ. బాలరాజు.చంద్రశేఖర్. వెంకటయ్య.జగదీశ్వర్. ఆర్కే గౌడ్. మల్లేష్. గణపతి. శ్రీనివాసులు. గోపాలు తదితరులు ఉన్నారు

## గ్రామ పంచాయితీ కార్మికులను అరెస్టు చేయడం తగదు



**కోడేరు, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు గత మూడు నెలలుగా ప్రభుత్వము వేతనాలు చెల్లించడం లేదు. ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు చెల్లించడం లేదనీ, మరియు నిత్యం మురికి, మలినాలలో పనిచేస్తు రోగాల బారిన పడుతున్నారనీ , పంచాయతీ కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తూ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి శుక్రవారం పంచాయతీరాజ్ కమిషనర్ ప్రధాన కార్యాలయం ఖైరతాబాద్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నందున హైదరాబాద్ కు వెళుతున్న సమయంలో శుక్రవారం ఉదయం ముందస్తు అరెస్టు చేసి కార్మికులను స్టేషన్ కు తరలించారు. యిట్టి ముందస్తులు తగవని, ఉద్యమాన్ని ఆపలేరని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్మికులు సాయిబాబు,మహేష్, నిరోజ,ఎల్లమ్మ తదితరులు వున్నారు.

## పాలిసెట్ ప్రవేశాలకు కౌన్సిలింగ్ ప్రారంభం



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా జరిగుతున్న పాలీసెట్ 2025 ప్రవేశాల కౌన్సెలింగ్ లో బాగంగా బిజినపల్లి మండలం పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ఎ) లో ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం అయినట్టుగా ఆ కళాశాల ప్రిన్సిపల్ కౌన్సిలింగ్ చీఫ్ వెరిఫికేషన్ ఆఫీసర్ డాక్టర్ పి రాములు తెలిపారు. 10వతరగతి ఉత్తీర్ణులై, పాలీసెట్-2025లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు ఇంజనీరింగ్ డిప్లొమా విద్యను అభ్యసించడానికి స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు హాజరయ్యారని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ 29 వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లైబ్రరీన్ వర్కాల శ్రీనివాసులు, ఫైనల్ వెరిఫికేషన్ ఆఫీసర్ శివ దొడ్ల, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆఫీసర్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ నాగలింగం, రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మనోజ్ కుమార్, ఫ్లో కంట్రోల్ ఆఫీసర్ యాదగిరి, సపోర్టింగ్ స్టాఫ్ బాలస్వామి, నగేష్,కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఇవ్వాలని రైతులు తాసిల్దార్‌కు వినతి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మున్ననూరు గ్రామానికి చెందిన రైతులు రైతు భరోసా డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ కావడం లేదని తాసిల్దార్ పాండు నాయక్ వినతిపత్రం అందజేశారు దాదాపు ఆరు సర్వే నెంబర్లు 47 ఎకరాలకు రైతు భరోసా జమ కావడం లేదని సన్న చిన్న కారు రైతులమని అధికారులు చొరవ తీసుకొని న్యాయం చేయాలని కోరారు సర్వే నెంబర్లు 148 149 150 151 152 258 సర్వే నెంబర్లు అని వివరించారు లేనిచో ఈ సర్వే నెంబర్లు ఏక్ ఫసల్ కావడం వల్ల ఎప్పుడు చెరువులో నీరు నిల్వ ఉంటుందని నీటిని తొలగించి రెండవ పంటకు అనుగుణంగా సాగు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి జె శ్రీనివాస్ రెడ్డి రుపేందర్ రెడ్డి దయాకర్ రెడ్డి హనుమంత రెడ్డి తదితరులున్నారు

## పోలీస్ జాగిలాల నూతన గదులను ప్రారంభించిన ఎస్పీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని, సుభాష్ రోడ్, పత్తి బజార్ కాలనీలోని పాత పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన పోలీస్ జాగిలాల నూతన గదులను (డాగ్ కెనాల్) ను శుక్రవారం పూజ కార్యక్రమం నిర్వహించి ఎస్పీ.యోగేష్ గౌతం డాగ్ స్కాడ్ ఇంచార్జ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ రెడ్డిచే ప్రారంభింప చేశారు. అనంతరం పోలీస్ జాగిలాలు ఎస్పీకి గౌరవ వందనం చేశాయి. ఎస్పీ పోలీస్ అధికారులతో కలిసి ఖాళీ స్థలంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారా యణపేట జిల్లాలో పోలీస్ జాగిలాల సౌకర్యార్థం నూత నంగా 6 గదులను ప్రారంభిం చడం జరిగిందని తెలిపారు. పోలీస్ జాగిలాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధు నాతనంగా గదులను నిర్మిం చడం జరిగిందని ఈ సదు పాయాల ద్వారా పోలీస్ భద్రత సామాజిక సేవా సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ జాగిలాలు పేలుడు పదార్థాలు కనుకొనడం, మర్ద ర్ కేసులను, మాదకద్రవ్యాల ను చేదించడంలో దిట్టా అని, కేసుల ఇన్వెస్టిగేషన్లో పోలీస్ జాగిలాల సేవలను జిల్లా పోలీసులు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ జాగిలాలకు ప్రతిరోజు వ్యాయామం చేపిస్తూ మెను ప్రకారం సరైన డైట్ పాటిస్తూ ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు నల్ల పు లింగయ్య, మహేష్,ఆర్ ఐ నరసింహ,సి ఐ శివ శంకర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, నరే ష్, శివ శంకర్, మద్దయ్య జిల్లా ఆర్మూడ్ రిజర్వ్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ డీఎంహెచ్ఓ సౌభాగ్య లక్ష్మీ అక్రమాలు,ఆస్తులపై సీబీఐకి పిర్యాదు చేస్తాం!
### చుట్టాలు మంత్రులైతే అవినీతి పరులకు పోస్టింగులిస్తారా?
### అవినీతి అధికారులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ
### బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



**మరికల్ మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సొంత జిల్లా నారాయణ పేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అవినీతి అధికారులకు అండగా నిలుస్తున్నారని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ వైద్య అధికారి అవినీతి అక్రమ ఆస్తులపై సీబీఐ కి పిర్యాదు చేస్తామని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) గా ఉండి తీవ్రమైన అవినీతి అక్రమాలకు పాల్పడి రెండు సార్లు సరెండర్ అయిన డాక్టర్ సౌభాగ్య లక్ష్మికి మళ్ళీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ఎంఓ గా పోస్టింగు ఎలా ఇస్తారని ప్రశ్నించారు.సొంత చుట్టాలు మంత్రులైతే అవినీతి అధికారులకు పోస్టింగులు ఇస్తారా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అధికార పార్టీ నాయకులు అవినీతి అధికారులకు అండగా నిలుస్తున్నారని, జిల్లాను పూర్తిగా అవినీతి అక్రమాలకు అడ్డగా మార్చారని ఆరోపించారు. రాజకీయ అండదండలతో జిల్లాను అవినీతి మాయం చేస్తే తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్తారన్నారు. తక్షణమే అవినీతి అధికారి సౌభాగ్య లక్ష్మిని జిల్లా ఆసుపత్రి ఆర్ఎంఓ బాధ్యతల నుండి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులుగా ఎస్ స్వప్న వెంకటేష్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షులుగా ఎస్ .స్వప్న వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నూతన మండల ఉపాధ్యక్షులు స్వప్న వెంకటేష్ మాట్లాడుతూ, బిజెపి నాయకులు నాపై నమ్మకం నుంచి ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అని ఆమె తెలియజేశారు. మండలంలో బిజెపి మహిళా సభ్యులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. మండలంలో బిజెపి మహిళా సభ్యులకు ఏసమస్య వచ్చిన ఆదుకోవడానికి తమ వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## బాలికలు అప్రమత్తంగా ఉండాలి - ఎస్ఐ విక్రమ్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** బాలికలు అప్రమత్తంగా ఉండాలని,మాయ మాటలు చెప్పేవారిని నమ్మొద్దని,సైబర్ క్రైం,ఆన్‌లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ విక్రమ్ పేర్కొన్నారు.శుక్రవారం మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని న్యూస్ చాణిక్య స్కూల్లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ,బాలికలు పాఠశాలలో కానీ,కళాశాలలో కానీ బయట ఎక్కడైన ఆకతాయిలు భయాందోళనలకు గురి చేసిన,వేధించినా,ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,ముఖ్యంగా యువత మత్తును కలిగించే పదార్థాలకు దూరంగా ఉండాలని, రోడ్డు భద్రత నియమాలను అందరూ పాటించాలని,ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, బాలికలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.విద్యార్థులు మంచి ఆలోచనతో చదువుకొని,వృద్ధిలోకి రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ న్యూ చాణిక్య స్కూల్ యాజమాన్యం సునీల్ పాటిల్,సందీప్ పాటిల్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్




పాలమూరు మేజర్ న్యూస్: కార్మికుల అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని సిఐటి రాష్ట్ర నాయకులు కిల్లి గోపాల్ అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా అరెస్టు చేసి భూత్పూర్ పోలీస్ స్టేషన్ కు తరలించిన కార్మికులను శుక్రవారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు వారి ఖాతాల్లో వేస్తామన్న ప్రభుత్వం నాలుగు నెల్లుగా వేయకుండా దాటవేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా సిఐటియు అనుబంధ సంఘం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ చలో హైదరాబాద్ పిలుపు ఇచ్చిందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను ధర్నాకు వెళ్లకుండా ఉదయం ఐదు గంటలకే అరెస్టు చేసి భూత్పూర్ పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం పాలకులకు తగదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,ఎనిమిది గంటల పని దినాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, 60 ఏళ్లు దాటిన కార్మికులకు 9వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని కనీస వేతన 26 వేలు ఇవ్వాలని జీవిత బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు




నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలె క్టర్ సంచిత్ గంగ్వార్ హెచ్చ రించారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ ఆధ్వర్యంలో ఆపరే షన్ ముస్కాన్-11 కి సంబం ధించి కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో అదనపు కలెక్టర్ మాట్లా డుతూ పోలీస్ డిపార్ట్మెం ట్ ,జిల్లా బాలల సంరక్షణ విభాగం లేబర్ డిపార్ట్మెం ట్ ,ఎడ్యుకేషనల్ డిపార్ట్మెం ట్,మెడికల్ డిపార్ట్మెంట్, బాల ల సంక్షేమ సమితి మొదలైన లైన్ డిపార్ట్మెంట్స్ తో చైల్డ్ అండ్ అడాలసెంట్ లేబర్ రెస్క్యూ ప్రోగ్రాం లో భాగంగా జూలై 1-2025 నుండి జూలై 31-2025 వరకు స్పెషల్ డ్రైవ్ లో ఎవరెవరు ఎలాంటి బాధ్యతలు నిర్వర్తించాలి అనే విషయాలపైన సంబంధిత డిపార్ట్మెంట్స్ కి దిశా నిర్దేశం చేశారు. అలాగే నెల స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం కి సంబంధించి యాక్షన్ ప్లాన్ ను తయారు చేయవలసిందిగా అలాగే పిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కన్వర్జెన్స్ మీటింగ్ లో డి.ఎస్.పి లింగయ్య, , డి సి ఆర్ బి, లేబర్ ఆఫీసర్ మహేష్ కుమార్, మెడికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, బాలల సంక్షేమ సమితి మెంబర్ రాద మేడం, జిల్లా బాలల సంరక్షణ విభాగ సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొంకనివాని పల్లె సమస్యలను పరిష్కరించాలి




అమరచింత, మేజర్ న్యూస్: అమరచింత మండల పరిధిలోని కొంకనివాని పల్లెలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అమరచింతలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ దేవన్నకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ గ్రామ నాయకులు అంజి, శీను మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లను నిర్మించాలని, మురుగు కాలువలను నిర్మించాలని డిమాండ్ చేశారు, గ్రామంలో ఇండ్ల పై వేలాడుతున్న విద్యుత్ తీగలను తొలగించాలని వారు కోరారు. అలాగే గ్రామంలో అపరిష్కృతంగా పడి ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. డి. కుతుబు, గ్రామ నాయకులు వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - క్రాప్ బుకింగ్ అనేది క్షేత్రస్థాయిలో వెళ్లి పకడ్బందీగా చేయాలి
### - రైతులను వరి పంట మాత్రమే కాకుండా పంట మార్పిడి పై అవగాహన కల్పించి ప్రోత్సహించాలి
### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ద్వారా నిర్వహించే రైతు నేస్తం వ్యవసాయ కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులు సద్వినియోగం చేసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణాధికారులతో ఖరీఫ్ సాగు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రజ్ఞులు వ్యవసాయ రంగం పై రైతులకు ముఖాముఖి ద్వారా అవగాహన కల్పిస్తారని, రైతులకు ఎంతో ఉపయోగ పడే రైతు నేస్తం కార్యక్రమాన్ని ఒక ప్రహసనం లాగ కాకుండా గ్రామంలో రతులకు అవగాహన కల్పించి కార్యక్రమానికి హాజరయ్యే విధంగా చూడాలన్నారు. కార్యక్రమం కేవలము వీక్షించడమే కాకుండా అక్కడ వచ్చిన రైతులతో మాట్లాడించాలని వ్యవసాయ అధికారులు సైతం రైతులతో మాట్లాడి వ్యవసాయ మెళకువలు అందజేయాలని సూచించారు. రైతులకు తెలియని ఎన్నో వ్యవసాయ సంబంధిత విషయాలను శాస్త్రవేత్తలు ఇతర అనుభవజ్ఞులైన వ్యవసాయదారులు రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తారన్నారు. కేవలం వరి మాత్రమే సాగు చేయకుండా రైతులతో మాట్లాడి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మరలించాలని సూచించారు. ఒక్కో వ్యవసాయ విస్తీర్ణ అధికారి కనీసం ముగ్గురు రైతులను ఒప్పించి పంట మార్పిడి చేయగలిగితే ఒక్కో పంటకు 300 మంది చొప్పున పంట మార్పిడి చేసుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. వడ్లు సాగు చేసే వారికి ప్రభుత్వం ద్వారా సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తునందున సన్న రకం వడ్లు మాత్రమే సాగు చేసేవిధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈసారి క్రాప్ బుకింగ్ చేసేటప్పుడు ఎలాంటి తప్పులకు గాని నిర్లక్ష్యానికి గాని అవకాశం ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి ఖచ్చితమైన పంట సాగు వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి సహకార సేవా కేంద్రంలో అవసరమైన ఎరువులు నిల్వ ఉండే విధంగా చూసుకోవాలని ఎక్కడైనా తక్కువ ఉంటే వెంటనే ఇండియంట్ పెట్టాలని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు ఫర్టిలైజర్ షాపులను తరచుగా తనిఖీలు చేస్తూ ఉండాలని ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఎరువులు అమ్ముతున్నట్లయితే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, మండల వ్యవసాయ అధికారులు, ఏఈవోలు పాల్గొన్నారు.

## మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్





మిడ్జిల్ మేజర్ న్యూస్ : మిడ్జిల్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం నాడు మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ సిబ్బంది విధులు, రికార్డులు, పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సిబ్బంది సేవలపై ఏవైనా సమస్యలు ఉంటే తాము పరిశీలిస్తామని, విధుల విభజన (ఫంక్షనల్ వర్టికల్స్) ప్రకారం సమర్థవంతంగా సేవలందించాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, ఫిర్యాదుదారులందరికీ సమానంగా సేవలందించాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడుతూ అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని సూచించారు.ఇసుక అక్రమ రవాణా, ఇతర అక్రమ కార్యకలాపాలపై నిఘా ఉంచాలని, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లను నవీకరించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ప్రతి కేసులో నాణ్యత మరియు పారదర్శకతతో విచారణ జరిపి, శిక్షల శాతం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో 5%ా% అమలు తీరును పరిశీలించి, ఫైళ్ల నిర్వహణ పద్ధతులపై మార్గనిర్దేశం చేశారు. మిడ్జిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలపై ఎస్పీ దృష్టి: మిడ్జిల్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులపై రోడ్డు ప్రమాదాల తీవ్రత ఎక్కువగా ఉన్నదని ఎస్పీ గుర్తించారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పట్ల ప్రతి పోలీస్ అధికారి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించాలని, హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు మరియు లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న వారికి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు విజిబుల్ పోలీసింగ్‌ను మరింతగా పెంచాలని, రాత్రి పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజల రక్షణే తమ ధ్యేయమని, అందుకు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, సబ్ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ శివ నాగేశ్వర నాయుడు, సర్కిల్ పరిధిలోని ఇతర ఎస్ఐలు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీజీహెచ్, మెడికల్ కళాశాలలను సందర్శించిన రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్,కలెక్టర్

### - అందుబాటులో ఉన్న సదుపాయాల పరిశీలన



మహబూబ్ నగర్, మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాలలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజ్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సంచాలకులు వాసం వెంకటేశ్వర్ రెడ్డి ,కలెక్టర్ విజయేందిర బోయి లు శు క్రవారం సందర్శించారు. వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రిలో ఐ.సీ.యు, ఆర్.ఐ.సీ.యు, ల్యాబ్, బ్లడ్ బ్యాంకు, టీ.హబ్ తదితర వాటిని తనిఖీ చేశారు. వైద్య కళాశాలలో ఫిజియాలజీ, అనాటమీ, హెమటాలజి ల్యాబులు, లైబ్రరీ, లెక్చర్ హాల్,సెమినార్ లో,తరగతి గదులు,బాలురు,బాలికల హాస్టల్ లు,డైనింగ్ హాల్,కిచెన్ ఇతర విభాగాలను సందర్శించారు.మౌలిక వసతులు పరిశీలించారు. వైద్య కళాశాలలో అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు కొత్తగా ఏయే సదుపాయాలు, వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం అన్నది గుర్తిస్తూ సమగ్ర నివేదిక సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్ లను ఆదేశించారు. ఈ నివేదికను అనుసరిస్తూ సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వానికి ఈ నెల 30 న ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, తమ దృష్టికి తేవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, సూచించారు. వైద్య విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్ లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు. ఆయా విభాగాలలో ఖాళీలు ఉంటే, వాటి వివరాలను సమర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. వీరి వెంట మెడికల్ కలశాల డైరెక్టర్ డా.రమేష్, తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాల సంస్థ ఈ ఈ రవీందర్ రావు,జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా సంపత్ కుమార్ సింగ్ వైద్య విభాగాల అధిపతులు ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహంపై దాడిచేసిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలి

### అంబేద్కర్ సంఘ సభ్యుడు ఎన్.లక్ష్మీకాంత్



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పై దాడి జరిగిన ఘటన వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. గుర్తుతెలియని దుండగులు అంబేద్కర్ విగ్రహం పైదాడి దాడిచేశారు.దాడిజరిగి వారంరోజులు పై కావస్తున్న దుండగులను పోలీసులు పట్టుకోలేదు దాడికిపాల్పడిన దుండగులను,పట్టుకొని కఠినంగా శిక్షించాలి అంటూ. అంబేద్కర్ సంఘ సభ్యుడు ,ఎన్.లక్ష్మీకాంత్ శుక్రవారం పత్రిక రూపంలో తెలియజేశారు.దేశంలో దళితులపై ఎన్నోదాడులు జరుగుతున్న కూడా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు.దళితులపై దాడికి పాల్పడినవారిపై కులం పేరుతోదూషించిన వారిపై కఠినంగా శిక్షించాలటు ప్రభుత్వాలను కోరారు.

## అమరచింతలో మొహరం వేడుకలు ప్రారంభం



**అమరచింత, మేజర్ న్యూస్:** కులమతాలకు అతీతంగా, మతసామరస్యానికి ప్రతీకగా జరుపుకునే మొహరం వేడుకలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీ లోని పెద్ద పీర్ల మసీదు లో పీర్లకు సంబంధించిన పెట్టెకు ముజావర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో ఉన్న పీర్ల మసీదులలో మొహరం వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను చేశారు. మసీదులలో రంగులు వేసి విద్యుత్ దీపాలతో నిర్వాహకులు అలంకరించారు. మొహరం వేడుకలను పురస్కరించుకొని మసీదులలో పీర్లు కొలువు ధీరనున్నాయి. పది రోజులపాటు మసీదులలో భక్తులు తమ తమ మొక్కుబడులను సమర్పించుకొని ప్రార్ధనలు చేస్తారు. ఈ కార్యక్రమంలో ముజావర్లు రుక్మద్దీన్, ఖదీర్, నిస్సార్, జిలాని, గౌస్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడు నాగరాజును పరామర్శించిన పదవ తరగతి మిత్రులు



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** %బూజ% 2005– 2006 టెన్త్ క్లాస్ బ్యాచ్ మిత్రులు శుక్రవారం రోజు పెద్దమందడి మండలంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో చదువుకున్న బాలమిత్రుడు అనారోగ్యంతో సమస్యల తో బాధపడుతూ మృత్యు తో పోరాడుతున్న చిన్నమందడి గ్రామం లో %+%.నాగరాజు మిత్రుడునీ పరామర్శ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ మృత్యు తో పోరాడుతూ ప్రాణాపాయం స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఉన్న నాగరాజును పరామర్శించిన బాల్య మిత్రులు పి.గోపాలకృష్ణయాదవ్,ఖాదర్, కురుమూర్తియాదవ్, మధు ,నరేష్ అంబరీష్ ,మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ, కొమ్ము చెన్నకేశవులు, రాజు స్నేహితులందరూ కలిసిఇంటి దగ్గర పరామర్శించడం జరిగింది.కుటుంబ పరిస్థితి నిరుపేద కుటుంబం ఇల్లు గుడిసె లో ఉండి జీవనోపాధి కొనసాగిస్తున్నారు కుటుంబం పరిస్థితి పేదరికంలో ఉంది నాగరాజు కు ఇద్దరు కుమారులకు వినికిడి , మూగ లోపం మాటలు రాని పిల్లలు, భార్య ఉన్నారు. తల్లిదండ్రులును కలసి పూర్తిస్థాయిలో ఆ కుటుంబానికి మనోధర్యం ఆత్మవిశ్వాసం కల్పించడం జరిగింది. కావున పెద్దమందడి టెన్త్ క్లాస్ మిత్రులందరికీ స్పందించి తక్షణమే ఆర్థికపరమైన సహకారం అందించాలని ఆశిస్తున్నాను మేము స్నేహితులందరూ ప్రస్తుతం తక్షణ సాయం కింద ?10000/- (పదివేల రూపాయలు) భార్యకు అందించడం జరిగింది. అందరూ స్పందించి ఆర్థిక సహకారాలు అందించి నాగరాజును చివరిసారిగా అందరూ మధురమైన జ్ఞాపకాలతో గుర్తుచేసుకొని పరామర్శించాల్సిందిగా కోరుచున్నాను. ప్రభుత్వం ఆదుకోవాలి అని ఆ కుటుంబ సభ్యులు కోరారు.

# ప్రామాణికం లేకుండా పింఛన్లు ఇవ్వడం సరికాదు

**- జిల్లాలో ఉన్న 487 చేయూత పింఛన్ దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ద్వారా అందిస్తున్న చేయూత పింఛన్లు ప్రామాణికం లేకుండా కేవలం బొటన వేలు సంతకంతో ఇవ్వరాదని దీని ద్వార కొన్ని సార్లు అవకతవకలు జరిగే ప్రమాదం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేయూత పింఛన్ల దరఖాస్తులు ఎలా పరిష్కరించాలి, చేస్తున్న లోటుపాట్ల పై అవగాహన కల్పించేందుకు శుక్రవారం హైదరాబాద్ నుండి వచ్చిన అడిషనల్ డైరెక్టర్ గోపాల్ రావు కలెక్టరేట్ మీటింగ్ హాల్లో ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ సెక్రెటరీలు వార్డు ఆఫీసర్లకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్క వనపర్తి జిల్లాలో 73 వేల మంది లబ్ధిదారులకు రూ. 17 కోట్లు నెలకు చేయూత పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసరా పింఛన్లు, బీడీ కార్మికులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు తదితర పింఛన్లు ప్రతి నెల ఇవ్వడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో సరైన నియంత్రణ లేక లబ్ధిదారుడు చనిపోయిన తర్వాత కూడా పింఛను ఇస్తూనే ఉంటారన్నారు. అదేవిధంగా ఎవరైతే చనిపోయిన పింఛను దారిని స్తానంలో వారి స్పౌస్ కు ఇవ్వమని దరఖాస్తు పెట్టుకుంటే వాటిని నెలల తరబడి పెండింగ్ లో పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తొలగించాల్సిన వాటిని తొలగించి కొత్తగా ఇవ్వాల్సిన స్పౌజ్ పింఛన్లు వారం రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిదంగా మరణ ధృవీకరణ పత్రం కొరకు కుటుంబ సభ్యులు దరఖాస్తు పెట్టాల్సిన అవసరం లేదని ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకొని మరణ ధృవీకరణ పత్రం ఇవ్వాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రటరీలు, మున్సిపల్ కమిషనర్ల పై ఉందన్నారు. నిబంధనలు తెలియక కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోలేదని పెండింగ్ పెట్టవద్దన్నారు. మరణ ధృవీకరణ పత్రం ఇచ్చేటప్పుడే ఫారం 7 పూరించి ఓటరు జాబితా నుండి మరణించిన వ్యక్తి పేరు తొలగించాలని ఆదేశించారు. జిల్లాలో 487 పెండింగ్ స్పౌజ్ పింఛన్ కేసులు ఉన్నాయని వాటిని పరిశీలించి వారం రోజుల్లో పరిష్కరించాలని రోజువారీగా నివేదిక పంపించాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (%చీఫ్అశీఖుశ్రీ ఖీఎఅశ్రీఎ దీవఅవటఱ్ రాఎష్ట్రవవఎవ%) కింద దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబంలో కుటుంబ పోషకుడు మరణించినప్పుడు ఆర్థిక సహాయం రూ. 20,000 లు ఖర్చులకు ఇవ్వడం జరుగుతుందని, దీనిపై పేద ప్రజలకు అవగాహన కల్పించి లబ్ధి చేకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ గోపాలరావు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఇంచార్జ్ యాదయ్య, డిఆర్డిఓ పి.డి ఉమాదేవి, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ సెక్రటరీలు, వార్డు ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ డివి కృష్ణ ఆశయాలను కొనసాగించాలి

**- శోధించడం, సాధించడం డీవీకే నైజాం.**

**- సిపిఐ (ఎం. ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. కృష్ణ.**



**అమరచింత, మేజర్ న్యూస్:** కార్మిక, కర్షక, ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నడిపించిన కామ్రేడ్ డివి కృష్ణ ఆశయాలను కొనసాగించుటకు ముందుకు నడవాలని కార్యకర్తలకు సిపిఐ (ఎం. ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీలోని మార్క్స్ భవనంలో కామ్రేడ్ డివి. కృష్ణ యొక్క మూడవ వర్ధంతిని మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వర్ధంతి సభకు ఉమ్మడి జిల్లా మాస్ లైన్ పార్టీ కార్యదర్శి సిహెచ్ రామచందర్ అధ్యక్షత వహించారు. ఇట్టి సభకు టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె. సూర్యం హాజరయ్యారు. ఎం. కృష్ణ, కే సూర్యం, సిహెచ్ రామ చందర్ లు కామ్రేడ్ డివి కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం కృష్ణ మాట్లాడుతూ నిరంతరం విప్లవ ఉద్యమ నిర్మాత, విప్లవ స్వప్నికుడు, కార్మిక ఉద్యమనేత కామ్రేడ్ డివి కృష్ణ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలను చైతన్య పరిచిన ఆదర్శ కమ్యూనిస్టు యోధుడని కొనియాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా భారత తుదిమెరుగులు దిద్దిన ఉద్దండుడని, ప్రజా సమస్యలపై శోధించడం, సాధించడం కామ్రేడ్ డివి కృష్ణ యొక్క నైజాం అని ఆయన కొనియాడారు. శాస్త్రీయ సోషలిజం అంటే మారుతున్న పరిస్థితుల కనుగుణంగా పంతాను రూపొందించుకోవడమే అని చాటిన అగ్ర నాయకుడని కొనియాడారు. అమరుడు డి.వి. కృష్ణను స్ఫూర్తిగా తీసుకొని ఆశయాలను కొనసాగించుటకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి. వెంకటేష్, జిల్లా నాయకులు పి అరుణ్ కుమార్, ప్రసాద్, హనుమంతు, సాంబశివుడు, సి.రాజు, కే రాజన్న, మసలమని, కురుమన్న, ప్రేమరత్నం, సామెల్, తదితరులు పాల్గొన్నారు.

## నేరరహిత సమాజమే ధ్యేయంగా అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి చేయాలి ...

**- రానున్న పంచాయితీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధమై ఉండాలి.**

**- డయల్ 100 సిబ్బంది గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకోవాలి...**

**- పోలీస్‌స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి....**

**- ప్రతి ఒక్క రికార్డును క్రమం తప్పకుండా ప్రతిరోజు నవీకరించాలి....**

**- పోలీ స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి....**

**- పోలీసు అధికారుల నేర సమీక్ష సమావేశం లో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్....**



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** నేరరహిత సమాజమే ధ్యేయంగా పోలీసు అధికారులు, సిబ్బంది సమిష్టిగా విధులు నిర్వహించి ప్రజలకు సత్వర న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.శుక్రవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించి ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన గ్రేవ్ కేసుల వివరాలను పరిశీలించారు, ఆయా కేసులలో విచారణలో అధికారులు సేకరిస్తున్న ఆధారాలను పరిశీలించారు. యాక్సిడెంట్ కేసులలో పోలీస్ అధికారులు ఎలాంటి విచారణ కొనసాగిస్తున్నారో పరిశీలించి పోలీస్టేషన్లలో మిస్సింగ్ కేసులు, దొంగతనం కేసుల ఇన్వెస్టిగేషన్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రానున్న పంచాయితీ ఎలక్షన్లో సిబ్బంది ప్రతి ఒక్కరు గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తిన తమకు సమాచారం అందే విధంగా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలన్నారు. మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పర్యవేక్షించాలని తెలిపారు. సిబ్బందికి క్రమశిక్షణ తప్పనిసరి అని, విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. పోలీస్టేషన్లో రిసెప్షన్ మరియు పోలీస్టేషన్ పరిసరాలను పరిశుభ్రతతో ఉంచుకోవాలని తెలిపారు. పోలీ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ త్వరితగతిన ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే విధంగా సిబ్బందిని కేటాయించి వారికి పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంపొందించే విధంగా చూడాలన్నారు. పోలీస్టేషన్లో ఉండే రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్క రికార్డును కచ్చితంగా క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా రికార్డుల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారి ఎలాంటి ముఖ్యమైన కేసులలోలైన సంబంధిత స్టేషన్ అధికారికి సమాచారం అందించి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా వ్యవహరించాలన్నారు. పోలీస్టేషన్లో ఎలాంటి అనవసర వాహనాలు లేకుండా దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు. డయల్ 100 పోలీస్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ పోలీసులు ప్రజల కోసం విధులు నిర్వహించాలని అన్నారు. ఎలాంటి అత్యవసర సమయంలో నైన డయల్ 100 ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, వనపర్తి సిఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, వనపర్తి జిల్లాలోని ఎస్సైలు, డీసీఆర్బి, ఐటి కోర్ సిబ్బంది, పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రి వచ్చేసింది



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** రాబోయే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సంబంధించిన" ఎన్నికల సామగ్రి"శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంకు వచ్చినట్లు ఎంపీడీవో జయరాం నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఓట్ల కోసమే రైతు భరోసా



**గోపాలపేట మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల ఓట్లకోసమే రైతు భరోసా ఇస్తుందని మండల బి.ఆర్.ఎస్ నాయకులు తెలిపారు మండల పరిధిలోని జింకల బీడు తాండ ఆముదాల కుంట తండాలను సందర్శించారు ఈ సందర్భంగా గిరిజనులతో మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతుల అభివృద్ధి కోసం రైతుబంధు ప్రవేశపెడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల కోసమే రైతు భరోసా వేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు నాయకులు చంద్రశేఖర్ ఎండి మతిన్ మన్యం నాయక్ ఎద్దుల గోపాల్ డి నాగరాజు వడ్డే గోపాల్ వడ్డేమాన్ రవి నారాయణరావు హనుమంతు నాయక్ పురం దాస్ గోవింద నాయక్ శివకుమార్ మన్సూర్ నరేష్ నాయక్ డాక్యు పులేందర్ జాంగిర్ మోగులాల్ తదితరులు ఉన్నారు

## పాఠశాల, హెల్త్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, అర్బన్ హెల్త్ సెంటర్ ను శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 9:15 గంటలకు కలెక్టర్ స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లి ప్రార్థన లో పాల్గొన్నారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. నిర్ణీత సమయానికి ఎంత మంది ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చారని ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల అర్బన్ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేశారు. హెల్త్ సెంటర్ లో మొత్తం ఎంతమంది వైద్య సిబ్బంది పనిచేస్తున్నారని? ప్రస్తుతం ఎంతమంది ఉన్నారని అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. హాజరు రిజిస్టర్ ను చూసి ఇద్దరు మెడికల్ ఆఫీసర్లతోపాటు మరో ఐదుగురు స్టాఫ్ రాలేదని నిర్ధారించారు.

## సూర్య వార్తకు స్పందన




**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొల్లూరు ప్రాథమిక పశు వైద్య కేంద్రము,సిబ్బంది పనితీరు అస్తవ్యస్తంగా మారి పశువులకు సరైన వైద్యం అందటం లేదు.గురువారం సూర్య తెలుగు దినపత్రికలో ప్రచురితమైన"పశువైద్య కేంద్రానికి సుస్తి"అనే కథనానికి శుక్రవారం అధికారులు తక్షణమే స్పందించి కొల్లూరు ప్రాథమిక పశు వైద్య కేంద్రమును ఓఎన్ నరసింహులు తెరవడం జరిగింది.కొల్లూరు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పాడిరైతులు తమ పశువులకు వైద్యం చేయించారు.

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం కావాలి

## - ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పిలుపు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బల్మూర్ మండలం జినుకుంట కనకాల మైసమ్మ దేవాలయం సమీపంలో %దీవీ=% ఫంక్షన్ హాల్ లో ఉప్పునుంతల మండల కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసినా సమావేశానికి ముఖ్య అతిథిగా %భాజజ% ఉపాధ్యక్షులు %ఉ% అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇల్లు లేని పేదకుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు కావొచ్చు,మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కావొచ్చు,500 రూపాయలకే గ్యాస్ , రైతులకు ఏకా కాలంలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగింది. మరియు సకాలంలో రైతులకు రైతుబంధు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది అని తెలియజేశారు అదేవిధంగా ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు రైతు బీమా కావచ్చు పంట బీమా కావచ్చు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలను ధనవంతులుగా చేయడమే ఇందిరమ్మ రాజ్యం ముద్దేశం.అదేవిధంగా త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టడం జరుగుతుంది. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రజలకు తెలియజేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపు తెచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ జిల్లెల్ల జగత్ రెడ్డి, మామిళ్ళపల్లి దేవాలయ చైర్మన్ నరసింహారావు,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేడమురి భాస్కర్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ వెల్టూరి రేణయ్యా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవస్థానం డైరెక్టర్లు, ఎస్సీ సెల్ శ్రీనివాసులు బీసీ సెల్ మద్ది తిరుపతయ్య గౌడ్ నాయకులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలి, తేజేశ్వర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### - సర్వేయర్ తేజేశ్వర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో కేసుల సత్వర పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వెల్లడించారు. అలాగే జిల్లా కేంద్రంలోని గంటవీధిలో ఇటీవల హత్యకు గురైన తేజేశ్వర్ కుటుంబ సభ్యులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తేజేశ్వర్ కుటుంబాన్ని పరామర్శించి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి చెందిన తేజేశ్వర్ హత్య బాధాకరమని, ఇటీవల పాతపాలెంలో కూడా ఇదే తరహాలో హత్య చేయబడిందన్నారు. ఇలాంటి కేసుల సత్వర పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులే పరిష్కారమన్నారు. ఇటువంటి నేరాలకు పాల్పడిన నిందితులను ఆరు నెలల్లోపు శిక్షించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయడం వల్ల నిందితులకు శిక్ష పడడం వల్ల బాధితులకు న్యాయం జరిగినట్లు అవుతుందన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర ప్రభుత్వ పరువు తీసే విధంగా ఉన్నాయని, జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయడమే మంచిదని, దీనిద్వారా తప్పు చేసిన వారికి త్వరగా శిక్షలు పడే అవకాశం ఉందన్నారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. కేసును త్వరితగతిన చేదించిన పోలీసులను ఎమ్మెల్యే అభినందించారు. నిందితులకు త్వరగా శిక్ష పడేలా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారు భాస్కర్ , జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, కృష్ణ మాజీ వైస్ ఎంపీపీ.సుదర్శన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు గోవిందు,కురుమన్న, ధర్మనాయుడు కొత్త గణేష్, షాషా జయరాములు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత





**కృష్ణ మేజర్ న్యూస్:** అక్రమంగా డంపు చేసిన ఇసుకను తరలిస్తున్న టిప్పర్, డోజర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించిన ఘటన నారాయణ పేట జిల్లా కృష్ణ మండల పరిధిలోని హిందూపూర్ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. మాగనూర్ మండలం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి సమయంలో అక్రమంగా ఇసుకను టిప్పర్ల ద్వారా హిందూపూర్ గ్రామ రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ప్రక్కన ఇటుక బట్టీల వద్ద డంపు చేసిన ఇసుకను ఇసకాసురులు డోజర్ ద్వారా టిప్పర్‌కు లోడ్ చేస్తున్న సమయంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్, సిబ్బంది పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూమండలంలో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా ఎంతటివారైనా అక్రమంగా ఇసుకను తరలించిన ,డంపు చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.


**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**గద్వాల జిల్లా :**

గద్వాల రూరల్, అయిజ, రూరల్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757
6305740350